
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
సోమవారం 30 జనవరి 2023





నేడు తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం(టీఎంకేఎంకేఎస్) జిల్లా సదస్సు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

నేడు(సోమవారం) ఉదయం 11 గంటలకు హనుమకొండలోని ఆర్ట్స్అండ్ సైన్స్ కాలేజీ ఆడిటోరియంలో మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం(టీఎంకేఎంకేఎస్) జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. పూర్తి వివరాలకు 9490098480, 9059199392లో సంప్రదించొచ్చని సూచించారు.

బాధిత కుటుంబాలకు జెడ్పీ చైర్మెన్ల పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో పలు బాధిత కుటుంబాలను ఆదివారం బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ పరామర్శించారు.అన్నివిధాలు అండగా ఉండి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

31న.. 'ఈటల' ఇలాఖాలో 'కేటీఆర్'.. పర్యటన

రూ.49 కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీ సీనియర్ నేత, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సొంత మండలం హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో ఈనెల 31వ తేదీన రాష్ట్ర మున్సిపల్, ఐటీశాఖల మంత్రి కేటీఆర్ పర్యటించనున్నారు. రూ.49 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఇప్పటికే జిల్లాకు చెందిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ఏర్పాట్లను పర్యవేక్షించారు. మాజీ మంత్రి ఈటల రాజేందర్ సొంత మండలం కమలాపూర్‌లో మంత్రి కేటీఆర్ తొలిసారి పర్యటించడం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్‌ను వీడి బీజేపీ అభ్యర్థిగా హుజురాబాద్ ఉప ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన 'ఈటల' సీఎం కేసీఆర్ కుటుంబంపై విమర్శలు గుప్పిస్తున్న విషయం విధితమే. తాజాగా మంత్రి కేటీఆర్ పర్యటనలో రాజకీయ విమర్శలు తారాస్థాయిలో ఉండే అవకాశం లేకపోలేదు.

హుజురాబాద్ నియోజకవర్గం ముందు నుండి బీఆర్ఎస్‌కు పెట్టని కోటగా ఉంది. మాజీ మంత్రి ఈటల రాజేందర్ తెలంగాణ ఉద్యమం నాటి నుండి కేసీఆర్‌కు వెన్నంటి ఉన్న అత్యంత సన్నిహితుడు. అలాంటిది కాలక్రమేణా విభేధాలు పొడిసూపి మంత్రి పదవికి 'ఈటల' రాజీనామా చేయాల్సిన పరిస్థితి అనివార్యమైంది. ఈ క్రమంలో పార్టీకి రాజీనామ చేయడమే కాకుండా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరి ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించి విజయం సాధించారు. మంత్రి పదవిని వీడిన అనంతరం సీఎం కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలో 'ఈటెల'ను ఓడించడానికి సీఎం ట్రబుల్ షూటర్, మంత్రి హరీశ్‌రావును రంగంలోకి దింపి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరినీ రంగంలోకి దించినా 'ఈటల' విజయాన్ని ఆపలేకపోయారు. ముందు నుండి కూడా మంత్రి కేటీఆర్ హుజురాబాద్ నియోజకవర్గంలో ఎన్నడూ పర్యటించలేదు. మొదటిసారి ఈనెల 31న హుజురాబాద్ నియోజకవర్గంలోని 'ఈటెల' సొంత మండలం కమలాపూర్‌లో పర్యటించడం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. వచ్చే ఎన్నికల్లోనైనా 'ఈటల'కు చెక్ పెట్టేలా బీఆర్ఎస్ నాయకత్వం మంత్రి కేటీఆర్‌ను రంగంలోకి దించిందన్న ప్రచారం జరుగుతోంది. ఈ అభివృద్ధి మంత్రం వచ్చే ఎన్నికల్లో ఏమేరకు ఫలిస్తుందో వేచి చూడాల్సిందే. ఇదిలా ఉంటే హుజురాబాద్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన జెల్లి శ్రీనివాస్ నియోజకవర్గంలో చురుకుగా లేకపోవడం గమనార్హం. గతంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 'ఈటల'పై పోటీ చేసి ఓడిపోయిన పాడి కౌశిక్‌రెడ్డి ఉప ఎన్నికలకు ముందు బీఆర్ఎస్‌లో చేరి ఎమ్మెల్సీగా ఎన్నికైన విషయం విధితమే. తాజాగా 'పాడి' నియోజకవర్గంలో చురుకైన పాత్ర పోషిస్తుండడం గమనార్హం.

శంకుస్థాపనలు... ప్రారంభోత్సవాలు

రూ.1.50 కోట్లతో జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు, రూ.1.71కోట్లతో ఆర్టీసి బస్టాండ్, రూ.25 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాలు, రూ.25లక్షలతో అయ్యప్ప గుడి, రూ.30 లక్షలతో పెద్దమ్మ గుడి, రూ.50 లక్షలతో గౌడ సంఘం కమ్యూనిటి హాలు, రూ.30 లక్షలతో మార్కండేయ గుడికి శంకుస్థాపన చేయనున్నారు. అలాగే రూ.69.85 లక్షలతో నిర్మించనున్న 10 కుల సంఘాల భవనాల సముదాయానికి రూ.19 కోట్లతో మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర పాఠశాల, రూ.20 కోట్లతో మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల, రూ. 2 కోట్లతో కస్తూర్బా పాఠశాల, రూ.2.50 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కాలేజీ భవనాలకు మంత్రి కేటీఆర్ ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఏదేమైనా మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయడానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

మినీ మేడారం జాతరలో...

ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

- డీఎంహెచ్ఓ అప్పయ్య,
- పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు



నవతెలంగాణ-తాడ్వాయి

మినీ మేడారం జాతరకు తరలివచ్చే లక్షలాదిమంది సందర్శకులకు నిరంతర వైద్య సేవలు అందించడానికి మేడారంలో టీటీడీ కల్యాణ మండపంలో ఉచిత వైద్య శిబిరాన్ని ములుగు డీఎంహెచ్ఓ అల్లం అప్పయ్య, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మినీ జాతర సందర్భంగా నేటి నుండి ఫిబ్రవరి 5వరకు వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంటాయని అన్నారు. జనవరి 31 నుండి ఓపీ సేవలు ఉంటాయన్నారు. మినీ జాతర ఫిబ్రవరి 1 నుండి 5వరకు మాత్రం 24 గంటల వైద్య సదుపాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. రూ.10లక్షల విలువ చేసే మందులు (ఔషధాలు), 50వేల మాస్కులు అందుబాటులో ఉన్నాయన్నారు. మినీ జాతరకు వచ్చే భక్తులు ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చినా వెంటనే వైద్య శిబిరానికి చేరుకొని ఉచిత వైద్యం పొందాలని సూచించారు. మినీ జాతరలో భక్తులు హెూటళ్లోని, బయట రోడ్డుపై దొరికే ఆహార పదార్థాలను తినకూడదన్నారు. మాస్కులు ధరించి, కరోనా నిబంధనలు పాటించాలన్నారు ములుగు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తారన్నారు. ఐలాపూర్, కొండాయి, కన్నేపల్లి, దొడ్ల, మల్యాల పిల్ల జాతరలలో కూడా ఉచిత వైద్య శిబిరాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనదేవతల ప్రధాన పూజారి సిద్దబోయిన స్వామి, సిద్దబోయిన సురేందర్, తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రణధీర్, డిపిఎమ్ఓ సంజీవరావు, హెచ్ వి లు సరస్వతి, లక్ష్మీ, సూపర్వైజర్ ఖలీల్, ఏఎన్ఎంలు సునీత, మమత, రాజ్యలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు చేల తిరుపతయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళల సాధికారతే లక్ష్యంగా ఉచిత కుట్టు శిక్షణ

- రాష్ట్రంలో మొట్ట మొదటగా రూ.5కోట్ల10లక్షలతో పాలకుర్తి నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టు : మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-తొర్రూరు

మహిళా సాధికారత లక్ష్యంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ స్త్రీ నిధి సహకారంతో రాష్ట్రంలో మొదటిసారిగా పాలకుర్తి నియోజకవర్గంలో రూ.5వేల10లక్షలతో 3 వేల మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం తొర్రూరు మున్సిపాలిటీ, పెద్ద వంగర మండలాల మహిళలకు కుట్టు మిషన్ శిక్షణా తరగతులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా కుట్టు శిక్షణా కేంద్రాన్ని పరిశీలించారు. మహిళలు, శిక్షణ ఇస్తున్న శిక్షకులు, నిర్వహిస్తున్న అధికారులతో మంత్రి మాట్లాడి శిక్షణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శిక్షణ పొందే మహిళలు, స్థానిక నేతలు, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. సీఎం కేసీఆర్ వచ్చాక మహిళలకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. తాను ఎమ్మెల్యే అయినప్పుడు తన నియోజక వర్గంలో, రాష్ట్రంలో మహిళలు కుండలు పట్టుకుని నీళ్ళ కోసం నిలబడే వారని, నీళ్లకు బోరింగ్ వేస్తే చాలు అనేవారన్నారు. ఎమ్మెల్యే నిధులు అన్ని బోరింగ్‌లకే సరిపోయేదన్నారు. కానీ, కేసిఆర్ రూ.40వేల కోట్లతో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లాల ద్వారా మంచి నీరు ఇస్తున్నారన్నారు. తెలంగాణ రాక ముందు మహిళలకు రూ. 4వేల కోట్ల రుణాలు వచ్చేవని, ప్రస్తుతం రూ.18వేల కోట్ల రుణాలు ఇస్తున్నామని చెప్పారు. గ్రామంలో ప్రతి వస్తువు మనమే తయారు చేయాలని, మధ్య దళారులుగా బతికే బదులు మనమే బ్రాండ్ తయారు చేసుకోవాలని అన్నారు. స్త్రీ నిధి కింద మహిళలు ఒక్కొక్కరికి రూ.3 లక్షలు ఇస్తున్నామని చెప్పారు. అభయ హస్తం కింద డబ్బులు కట్టిన వారికి మిత్తితో కలిపి వాపస్ ఇస్తున్నామన్నారు. డబ్బులు కట్టిన వారికి 2వేల పెన్షన్ కూడా ఇస్తామని, హాస్టళ్లలో బట్టలు కుట్టే పని వేరే వారికి ఇస్తున్నాం, మన మహిళలకు శిక్షణ ఇచ్చి, కుట్టు మిషన్లు ఇస్తామన్నారు. సంగెం మండలంలో టెక్స్ టైల్ పార్క్ కు 10 వేల మంది అవసరం, కొడకండ్లలో కూడా మినీ టెక్స్ టైల్ పార్క్ వస్తుందని, వీటి వల్ల మహిళలకు ఉపాధి, ఉద్యోగం లభిస్తుందన్నారు. కుట్టు మిషన్ల శిక్షణ కోసం సెర్ప్ నుంచి రూ.10వేలు, స్త్రీ నిధి నుంచి రూ.7 వేల చొప్పున ఒక్కొకరిపై రూ.17వేలు మొత్తం రూ.5కోట్ల10 లక్షలు ఖర్చు చేస్తున్నామన్నారు. ఈ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు. మహిళలు వ్యాపార వేత్తలు కావాలని, వ్యాపారం చేయడానికి ముందుకు వస్తే హైదరాబాద్ లో శిక్షణ ఇప్పిస్తామనాన్రు. అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వారితో ఒప్పందం పెట్టుకున్నామన్నారు. ప్రతి గ్రామంలో సమాఖ్య భవనాలు కట్టిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



ఈస్ట్ జోన్ డీసీపీగా పుల్లా కరుణాకర్ బాధ్యతల స్వీకరన

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ ఈస్ట్ జోన్ నూతన డీసీపీగా పుల్లా కరుణాకర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈస్ట్ జోన్ డిసిపి కార్యాలయం నుంచి బదిలీపై వెళ్తున్న కె వెంకటలక్ష్మీ నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ పరిధి ఏసీపీలు, ఇన్స్‌పెక్టర్లు, ఎస్సైలు, స్థానిక ప్రజలు నూతన డీసీపీని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన పుల్లా కరుణాకర్ 2010లో గ్రూప్-1 అధికారిగా పోలిస్‌శాఖలో నియమితులయ్యారు. ఏపీ కడప జిల్లా పొద్దుటూరు, షాద్‌నగర్, జగిత్యాలతోపాటు సీబీడీలో డీఎస్పీగా పనిచేశారు. 2017లో అదనపు ఎస్పీగా పదోన్నతిపై హైదరాబాద్ ట్రాఫిక్ విభాగంలో అదనపు డీసీపీ హెూదాలో పనిచేశారు. 2021లో ఎస్పీగా పదోన్నతి పొంది ప్రస్తుతం హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా పనిచేస్తున్నారు.

చీఫ్‌విప్ దాస్యం విస్తృత పర్యటన

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు




నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

కాలనీ దర్శన్ అనే వినూత్న కార్యక్రమంలో భాగంగా 53వ డివిజన్‌లో ఆదివారం ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ సుడిగాలి పర్యటన చేశారు. దాదాపు రూ.3కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరంకాంగ్రెస్, బీజేపీ నుంచి 500మంది డివిజన్ యువత, పెద్దలు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం కెయు క్రాస్ రోడ్డులోని భారతి విద్యా భవన్ దగ్గర ఏర్పాటు చేసిన డివిజన్ పబ్లిక్ మీటింగ్‌లో చీఫ్‌విప్ పాల్గొని ప్రసంగించారు. 53వ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చుదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఓట్ల కోసం ఎన్నడూ కనపడని వారు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నార న్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు పలు కార్యక్రమాలు రూపొందించామన్నారు. రాబోయే రోజుల్లో డివిజన్‌కు మరిన్ని నిధులను తీసుకొచ్చి అద్భుతంగా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం వయోవృద్ధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, కార్పొరేటర్ సోదా కిరణ్, డివిజన్ అధ్యక్షులు మూర్తుజ, పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి విజయ్‌కుమార్, ఎండీ ఖాసీం, అలువాల ఎల్లేష్, కాకతీయ యూనివర్సిటీ ఆచార్యులు సంగాని మల్లేశ్వర్, మైనారిటీ నాయకులు, డివిజన్ ముఖ్య నాయకులు, కాలనీల కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ఎజెండా

పరకాల : ప్రజా సంక్షేమమే ఎజెండాగా బీఆర్ఎస్ పనిచేస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ ధ్యాసం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడి అన్నారు. ఆదివారం మండలంలోని వెలంపల్లి గ్రామం నుంచి బీఆర్ఎస్ నాయకులు, విద్యా సంస్థల అధినేత నేతాని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొందరు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నిరుపేదల అభివద్ధి ఎజెండాగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి అభివద్ధి చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. నేడు ప్రపంచ స్థాయిలో తెలంగాణ అభివద్ధి ఆకాంక్షను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్‌లో ఇక ఎవరు ఉండబోరని అన్నారు. నాయకులు సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

పాలకుర్తి నుండి పట్నం వరకు పాదయాత్ర

- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



నవతెలంగాణ-దేవరుప్పుల

గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12 నుండి 28వ తేదీ వరకు పాలకుర్తి నుండి పట్నం వరకు జరిగే పాదయాత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఉద్యోగ కార్మికులను, ప్రజలను కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని అఖిల గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో బత్తిని వెంకన్న అధ్యక్షత జరిగిన గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా విస్తతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల మాదిరిగానే గ్రామపంచాయతీ కార్మికులకు కూడా రూ.15.600 ఇవ్వాలని అన్నారు. పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. కేటగిరీల వారీగా పని విధానం అమలు చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులపై వేధింపులు ఆపాలని కోరారు. తెలంగాణలో గ్రామపంచాయతీ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పాదయాత్ర చేపడుతున్నామన్నారు. ప్రజాసంఘాలు రాజకీయ పార్టీలు ప్రజలు స్థానికులు సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు. ఈ సమావేశంలో జీపి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య రాష్ట్ర అధ్యక్షులు పాండు నాయకులు పాలడుగు సుధాకర్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు,జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్, సిఐటియు గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి నా రోజు రామచంద్రు,జిల్లా కోశాధికారి సుంచు విజేందర్,జిల్లా మండలాల నాయకులు బస్వ రామచంద్రం, గనగాని ఉప్పలయ్య, రామ్‌నారాయణ, కష్ణ, లాజర్,బోస్, రాజు,వెంకట్ రెడ్డి,స్వరూప, సోమయ్య,నర్సింహ, దయాకర్,పైండ్ల వెంకటరమణ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



పట్టా రద్దు చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామంలో 19 సర్వే నబర్ పుల్యాల వసంతకు చెందిన పట్టాను రద్దు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం పస్రా గ్రామంలో 109 సర్వే నెంబర్ లో పేదలు వేసుకున్న గుడిసెలకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గహప్రవేశాలు చేశారు. ఈ సందర్భంగా గుడసెవాసులు పార్టీ కార్యాలయం నుండి గుడిసెలు వేసుకున్న ప్రదేశం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే భూస్వాములు ప్రత్యక్షంగా పరోక్షంగా గుడిసెవాసులపై, పార్టీ నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు. 60 ఏళ్లుగా కేసులో ఉన్న భూమి 30 ఎకరాలు మాత్రమేనని ఎస్.కె రాఘవాచారి పేరు మీద 30 ఎకరాలే పట్ట ఉన్నదని అన్నారు. రాఘవాచారి దత్తపుత్రుడు పుల్లెల కష్టారెడ్డికి 40 ఎకరాల పట్టా రెవెన్యూ అధికారులు ఏవిధంగా ఇస్తారని ప్రశ్నించారు. కౌలు రైతు కూడా కేసు పెడితే పోలీసులు కేసు నమోదు చేశారని అన్నారు. ఎన్ని కేసులు పెట్టిన గుడిసెవాసుల హక్కుల సాధనకు పోరాటాలు నిర్వహిస్తామన్నారు. పుల్లాల వసంతకిచ్చిన పదికరాల పట్టా రద్దు చేయాలని రెవెన్యూ పట్టా ఇచ్చిన అధికారిపై చర్య తీసుకోకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పార్టీ జిల్లా నాయకులు పుదిల్లా చిట్టిబాబు, తీగల ఆదిరెడ్డి కడారి నాగరాజు అంబాల పోశాలు అంబాల మురళి, గిట్టబోయిన రమేష్, పల్లపురాజు, రాజేశ్వరి సువర్ణ ,శారద స్వరూప సరిత, యానాల ధర్మారెడ్డి, బూర శ్రీనివాస్, శీను తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ(ఎం)

తాడ్వాయి : మండలంలోని లింగాల గ్రామం సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని లింగాల గ్రామాన్ని సందర్శించి, పరిశీలించి ఆయన మాట్లాడారు. 1995లో లింగాల గ్రామ సమీపంలోని, చెన్నరేవు వాగులో ఏర్పాపు చేసిన లిఫ్ట్ మరమ్మతుకు నోచుకోక సాగు నీరందడం లేదని, వెంటనే మరమ్మతులు చేయాలని అన్నారు. ఇప్పుడున్న లిఫ్ట్ కంటే దిగువన 100 మీటర్ల దూరంలో లిఫ్ట్ ఏర్పాటు చేస్తే లింగాల, బోటిలింగాల గ్రామాల ఆదివాసి రైతులకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం పోడు సర్వే చేసి 34మందికి మాత్రమే హక్కు పత్రాలు ఇస్తామని పేర్కొన్నారని, శాటిలైట్ సర్వే చేయడం వల్ల అన్యాయం జరిగిందని అన్నారు. జిల్లాలో 15 వేల దరఖాస్తులు పెట్టుకున్నట్టు పరిశీ లనలో వెళ్లడైందని అన్నారు. లింగాల జీపీ 106 సర్వే నెంబర్లు మూడు వేలకు పైగా రెవెన్యూ భూమి ఉన్నదని అర్హులకు పట్టాలు ఇప్పించాలన్నారు. సాగునీటితోపాటు పోడు భూముల సమస్య పరిష్కరించకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉకే నాగేశ్వరరావు, జన్ను ఎల్లయ్య, ఉకే ప్రభాకర్, కోరం సారయ్య, ఊకే రాంబాబు, బి సంజీవ రైతులు, సిపిఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లాకు సమ్మక్క సారలమ్మ నామకరణం చేయాలి

తెలంగాణ ట్రైబల్ టీచర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పాదెం కష్ణ ప్రసాద్



నవతెలంగాణ- తాడ్వాయి

ములుగు జిల్లాకు సమ్మక్క సారలమ్మ జిల్లాగా నామకరణం చేయాలని ములుగు జిల్లా ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధమైన జగ్గారావు, తెలంగాణ ట్రావెల్ టీచర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పొదెం కష్ణ ప్రసాద్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ నాయకులు ఇరుగుపైడి, తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు చింత కష్ణ కోరారు. ఆదివారం మేడారం వనదేవతల గద్దెల ప్రాంగణంలో పోస్టర్ ఆవిష్కరించి వారు మాట్లాడారు. 2013 నవంబర్ ఎన్నికల ప్రచారంలో ములుగుకు వచ్చిన సీఎం కేసీఆర్ ములుగు కేంద్రంగా సమ్మక్క సారలమ్మ జిల్లా చేస్తానని హామీనిచ్చి నేడు విస్మరించారన్నారు. వేములవాడకు రాజన్న జిల్లా అని, గజ్వేల్ కు జోగు లాంబ, కొత్తగూడెం కు భద్రాద్రి కొత్తగూడెం, భూపాలపల్లి బొందల గడ్డకు జయ శంకర్ అని పేర్లు పెట్టారని, ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి గిరిజన జాతరైన మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల పేరు ములుగు జిల్లాకు ఎందుకు నామకరణం చేస్తలేరని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొలి ముఖ్యమంత్రి హెూదాలో ఉండి కూడా మేడారం వనదేవతల జాతరకు రాకపోవడం, సమ్మక్క-సారలమ్మ జిల్లాగా నామకరణం చేయకపోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. ములుగు జిల్లాలో గిరిజన యూనివర్సిటీని ఘట్టమ్మ వద్ద ఏర్పాటు చేసి వై టి సి ప్రాంతంలో క్లాసులు ప్రారంభించాలన్నారు. లేదంటే ఉద్యమాన్ని ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ములుగు జిల్లా ఇన్చార్జి గజ్జల ప్రసాద్, ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొవ్వుల రవి, ప్రజా సంఘాల జేసి కమిటీ సభ్యులు శ్రావణ్ కుమార్, ఆలం నాగేష్ కొమరన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సక్రమంగా ఇవ్వట్లేదని రైతుల ధర్నా, రాస్తారోకో...



నవతెలంగాణ-ఎల్కతుర్తి

గోపాల్పూర్ గ్రామంలో సరిగా త్రీఫేస్ కరెంట్ రావడం లేదని ఆరోపిస్తూ రైతులు ఆదివారం ఎల్కతుర్తి సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ..18 రోజులుగా నాట్లు వేసి సరిగా నీరందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఘటనాస్థలికి ఏడీ, ఏఈ లక్ష్మణ్ నాయక్ చేరుకుని రైతులను సముదాయించారు. విద్యుత్ లైన్‌లో కొంత ఇబ్బంది ఉన్న మాట వాస్తవమేనని, త్వరలోనే సరి చేస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-కాజీపేట

నియోజకవర్గ పరిధి గ్రామాల అభివద్ధి లక్ష్యమని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ 45వ డివిజన్ పరిధి రాంపేటలో రూ.32లక్షలతో చేపట్టిన సిసి రోడ్లు, సైడ్ డ్రైన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమంతో ఇప్పటికే గ్రామాలు, పట్టణాలలో ఘననీయమైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం ప్రతీ ఇంటికి అందిస్తోందని అన్నారు. నియోజకవర్గ అభివద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు, దర్గా సొసైటీ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ రమేష్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

'ఐఆర్డీఏ నిబంధనలకు వ్యతిరేకంగా పోరాడుతాం'



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

ఐఆర్‌డిఏ నిబంధనలకు వ్యతిరేకంగా పోరాడుతామని ఎన్ఎఫ్ఐఎఫ్‌డబ్ల్యూఐ(నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ ఫీల్డ్ వర్కర్స్ ఆఫ్ ఇండియా) జాతీయ అధ్యక్షులు వినయ్ బాబు అన్నారు. ఆదివారం హనుమకొండలో యూనియన్ ఆధ్వర్యంలో పూర్వ ఖమ్మం, వరంగల్ జిల్లాలలోని డెవలప్మెంట్ ఆఫీసర్‌ల వార్షిక సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వినయ్ బాబు పాల్గొని ప్రసంగించారు. ఎల్ఐసి మరింత వృద్ధి చెందేలా పనిచేద్దామని అన్నారు. వచ్చే బడ్జెట్ లో జీవిత భీమా పరిమితిని రూ.250000 కి పెంచాలని, జీఎస్టీని తీసివేయాలని డిమాండ్ చేశారు. స్టాక్ మార్కెట్లో ఎల్ఐసి 42000 కోట్లు ఆర్జించిన విషయాన్ని ప్రజలు తెలుసుకో వాలని అన్నారు. స్టాక్ మార్కెట్ లో లాభ నష్టాల గురించి ఆందోళన లేదని అన్నా రు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ జోన్ సెక్రటరీ శివ ప్రసాద్ , జోనల్ కోశాధికారి శ్రీనివాస్ , వరంగల్ డివిజన్ నాయకులూ ఉపేందర్ , రోహన్ రెడ్డి , మారుతీ రాజు తదితరులు పాల్గొన్నారు.


సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే విఫలం : కాంగ్రెస్




నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి పట్టణ సమస్యల పరిష్కారంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి విఫలమయ్యాడని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. ఆదివారం నాలుగో రోజు హాత్ సే హాత్ జోడో యాత్ర భూపాలపల్లి పట్టణంలో కొనసాగింది. ముందుగా పట్టణంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి లహరి కష్ణమాచార్యులు స్వాగతం పలికి గండ్ర సత్యనారాయణ రావును సన్మానిం చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో ఆయా కాలనీలల్లో ఏర్పాటు చేసిన కాం గ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించి సత్యనారాయణ రావు మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సంపాదనే ధ్యేయంగా పార్టీ మారారని అన్నారు. గోదావరి జలాలు నియోజకవర్గ తలాపునే ఉన్నా భూపాలపల్లి పట్టణానికి తాగునీందించని ఎమ్మెల్యే అని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల ముందు భూపాలపల్లి పట్టణం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మిస్తానని చెప్పి విస్మరించాడన్నారు. సింగరేణి ఏరియా ఆసుపత్రిలో వైద్య పోస్టుల భర్తీపై దృష్టి పెట్టడం లేదన్నారు. పాదయాత్రలో తమ దృష్టికి వచ్చిన కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వెంపటి భువనసుందర్, ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రెసిడెంట్ మకరుణాకర్, నాయకులు బుచ్చయ్య, మకొమురయ్య, తోట సంతోష్, 5వ వార్డు కౌన్సిలర్ సరోజన- రాయమల్లు, కౌన్సిలర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2 జయశంకర్-భూపాలపల్లి, ములుగు, హనుమకొండ
సోమవారం 30 జనవరి 2023





శ్రీహేమాచలం ఆలయానికి సందర్శకుల తాకిడి



నవతెలంగాణ-మంగపేట

మాఘమాసం రథసప్తమికి తోడు ఆదివారం కావడంతో మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనరసింహాస్వామి ఆలయానికి సందర్శకుల తాకిడి భారీగా పెరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లాతోపాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు నుంచి సందర్శకులు వస్తున్నారు. సందర్శకుల కోసం ఆలయ కార్యనిర్వాహణాధికారి, ఇతర అధికా రులు ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, రాజశేఖరశర్మ, రాజీవ్ శర్మ, వెంకటనారాయణ శర్మ, ఈశ్వరచంద్ రామానుజ, పవన్‌కుమార్ శర్మ, ఆలయ సిబ్బందిలు పాల్గొన్నారు.

'కోటగుళ్ళ గోశాలను మరింత అభివృద్ధి చేస్తాం'



నవతెలంగాణ-గణపురం

కోటగుళ్ళ ఆలయ ప్రాంగణంలో నిర్మించిన గోశాల అభివృద్ధికి మరింత కృషి చేస్తామని ఎంజీఎం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కోదూరు నవీన్‌కుమార్ అన్నారు. ఆదివారం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో విస్తరణ పనులు చేపట్టిన గోశాలను పరిశీలించారు. రూ.లక్షా50వేలతో చేపట్టిన పనుల వివరా లను అడిగి తెలుసుకుని సంతప్తి వ్యక్తం చేశారు. అనంతరం అర్చకులు నరేష్ ఆయనకు తీర్థప్రసాదాలను అందజేశారు.



టీటీయూ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో ఆదివారం టీటీయూ డైరీని యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎండి సర్వర్ అహ్మద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ బదిలీల్లో 317 జీవో ఉపాధ్యాయులకు కూడా మానవతా దక్పథంతో జీరో సర్వీస్ తో అవకాశం కల్పించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంత జిల్లాలో ఎస్టీ ఉపాధ్యాయులకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కోరగట్ల రవీందర్,జిల్లా నాయకులు పి.రామారావు, ఆర్ నర్సింహా స్వామి,పి.బిక్షపతి,పి సతీష్, ఎ సారంగపాణి,ఈ జగన్ కుమార్,హేమలత తదితరులు పాల్గొన్నారు.

పేదలకు భరోసాగా సీఎం సహాయనిధి

నవతెలంగాణ-చిట్యాల



పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి భరోసా అని జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. ఆదివారం మండలంలోని ముసినిపర్తి, గోపాలపురం, కొత్తపేట, గ్రా మాల్లోని లబ్ధిదారులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి చొరవతో మంజూరైన రూ.52000 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారుల ఇంటికి అందజేసి జెడ్పీటీసీ మాట్లాడారు. ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నందికొండ కవిత పాపిరెడ్డి, దుప్పటి రజిత శ్రీనివాస్,రైతు బంధు కన్వీనర్ ఉమ్మనవెన శంకర్, మోగిళి సంతోష్, జలిగాపు తిరుపతి, మేకల రవి, మేకల తిరుపతి, ఉమ్మనవేన గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

'యువత అన్ని రంగాలలో ముందుండాలి'

నవతెలంగాణ-టేకుమట్ల



యువత చదువుతోపాటు, క్రీడలు, వివిధ రంగాలలో ముందుండాలని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని యువకులకు క్రికెట్ బ్యాట్లు, టీ షర్ట్ లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... నియోజకవర్గంలో క్రికెట్ టోర్నమెంట్ ఎక్కడ జరిగినా కూడా టేకుమట్ల మండల కేంద్ర యువకులు పాల్గొని బహుమతి తీసుకువచ్చే లా ఆటలు ఆడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొలాల సరోత్తంరెడ్డి, గ్రామస్తులు చిరంజీవి, హరి ఓం, మంద రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

విమర్శించడమే పుట్ట మధు నైజం : కాంగ్రెస్

నవతెలంగాణ -కాటారం



ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై లేనిపోని ఆరోపణలు చేస్తూ విమర్శించడమే పుట్ట మధు నైజమని కాంగ్రెస్ నాయ కులు ఆరోపించారు. కాటారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నియమించబడ్డ బొడ్డు మల్లయ్య విషయంలో పుట్ట మధు అసత్యపు ఆరోపణలు చేయడం తగదన్నారు. పార్టీ కోసం అహర్నిశలు కషి చేస్తున్న కాటారానికి చెందిన నాయ కులను రాష్ట్ర పదవుల్లో నియమిస్తే దళితులు ఈరోజు గుర్తుకొచ్చారని శ్రీధర్ బాబుపై పుట్ట మధు చేసిన ఆరోపణలను ఖండిస్తున్నామన్నారు. ఇకముందు ఇలాంటి అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొడ్డు మల్లయ్య, పార్టీ మండలశాఖ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బాంపల్లి రాజేందర్, జిల్లా కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ కోసరి భాస్కర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల రమేష్, సర్పంచుల ఫోరమ్ మండలశాఖ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

సేవలతోనే గుర్తింపు : పాపిశెట్టి శ్రీధర్

నవతెలంగాణ - హసన్‌పర్తి



సేవలతోనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని కిట్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్ అన్నారు. హసన్‌పర్తి కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎన్నికలలో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా గెలుపొందిన కందుకూరి సంజీవ్, గణతంత్ర దినోత్సవం రోజున కలెక్టర్, సీపీ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా ఉత్తమ సేవా ప్రశంసాపత్రం అందుకున్న ఓపెన్ స్కూల్ వరంగల్ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ మురాల శంకర్‌రావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుల్ల జార్జి, ఆర్థిక కార్యదర్శి గూడూరు లక్ష్మన్, బోడ యుగేందర్, బొక్క కుమార్, కాలే యాదగిరి, గుండమీది విజయ్ మోహన్, ఏరుకొండ రమేష్, తోకల ప్రభాకర్ రెడ్డి,కనపర్తి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కున్ఫూతో ఆత్మరక్షణ : కాంగ్రెస్

నవతెలంగాణ-కాజీపేట



కున్ఫూ తో ఆత్మరక్షణ శారీరక దఢత్వం పొందుతారని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ నమిండ్ల శ్రీనివాస్ అన్నారు. కాజీపేట మండలం 45డివిజన్ పరిధిలోని తరపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గ్రాండ్ మాస్టర్ రవి, విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అల్ ఇండియా కుంఫు చంపియన్షిప్ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిధిగా హాజరై పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆత్మరక్షణ కొరకు కుంఫు,కరాటే నిర్చుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు యాదవ్,మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి,తన్విష్ రెడ్డి, సుధాకర్, నాయకులు ఇల్లందుల సంతోష్, బషీర్ ఖాన్, కట్ల మల్లు, సాంబయ్య, రవి, మనుపటి రాజు, వినయ్, దసరి సాంబయ్య, ఆరూరి మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

అపర భగీరథుడికి ఘన నివాళి

నవతెలంగాణ -పరకాల



అపర భగీరథుడు, దేశ మాజీ ప్రధాని, ఆర్థిక పితామహుడు డాక్టర్ పీవీ నరసింహారావు విగ్రహానికి ఆదివారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పివి నరసింహారావు స్వగ్రామమైన కరీంనగర్ జిల్లా వంగర గ్రామంలో ఉష తేజ ఏజెన్సీస్ వ్యాపార నిర్వహకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పర్యటనలో భాగంగా మాజీ ప్రధాని నివాస సముదాయ గృహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. రాబోవు రోజుల్లో నేటి విద్యార్థులకు పాఠ్యాంశాల్లో పీవీ చరిత్రను చేర్చాలని అన్నారు.

చారిత్రక కట్టడాలను జియాలజికల్ సర్వే అధికారుల పరిశీలన

నవతెలంగాణ-హసన్‌పర్తి



కాకతీయ విశ్వవిద్యాలయం జియాలజికల్ విభాగాధిపతి ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి ఆదివారం 10 దేశాలకు చెందిన జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా సర్వే శాస్త్రవేత్తలతో కలిసి రామప్ప, వేయి స్థంబాల దేవాలయాన్ని సందర్శించారు. దేవాలయాల నిర్మాణం, లైఫ్, వందల సంవత్సరాల వరకు ప్రకృతి విపత్తులు సంబవించిన నిలబడడానికి ఆనాటి శాస్త్ర వేత్తలు వాడిన టెక్నాలజీ, నిర్మాణ సామాగ్రిని వివరించారు. ఈ కట్టడాలను పోలిన మరిన్ని కట్టడాలను వివరించారు. భూకంప తీవ్రతలను తట్టుకునే పలు అంశాల గురించి తెలిపారు. 800 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ కట్టడాల జీయో టెక్నాలజీ అంశాలు, సాండ్ బాక్స్ టెక్నాలజీ తదితర ఇంతాక్ కన్వినర్ ఆచార్య పాండురంగరావుతో కలిసి వివరించారు. ఇరాన్, ఇథియోపియా, సూడాన్, దక్షిణ సుడాన్, ఉగాండా, కమారోన్, ఖజకిస్తాన్, బంగ్లాదేశ్ తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. నీటిలో తేలియాడే తేలియాడే ఇటుకలు శిల్పకళ, నిర్మాణాలు తెలుసుకొని ఆశర్యం వ్యక్తం చేసారు. ఈ ప్రాంత ఖనిజాల ఇనుము, డోలమైట్, గ్రానైట్ గురుంచి తెలుసుకున్నారు. అనంతరం బృందానికి ఆచార్య పాండు రంగారావు రచించిన పుస్తకాలను బహుకరించారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా జియాలజిస్టులు అమ్రుతే, మల్లేశం పర్యటనను పర్యవేక్షించారు.

మినీ మేడారం జాతరకు పట్టిష్టమైన భద్రత

• ములుగు ఎస్పి గౌస్ ఆలం

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మినీ మేడారం జాతరకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు ములుగు ఎస్పి గౌస్ ఆలం అన్నారు. ఆదివారం ములుగు ఓఎస్ డి అశోక్ కుమార్, ఏటూర్ నాగారం ఏఎస్పి సిరిశెట్టి సంకీర్త్, స్థానిక పోలీసులతో కలిసి మేడారంలోని సమ్మక్క సారక్క వనదేవతలను దర్శించుకున్నారు. ఎండోమెంట్ అధికారులు, పూజారులు డోలు వాయిద్యాలతో ఆలయ సాంప్రదాయాల ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క-సారక్క, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. భద్రత పరమైన ఏర్పాట్లను అనంతరం మేడారంలోని పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడారం మినీ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 400 మంది పోలీస్ అధికారులతో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దొంగతనాలు జరగకుండా, మినీ జాతర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా బందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మినీ జాతరకు వచ్చే సందర్శకులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మేడారం చేరుకొని మనదేవతలను దర్శించుకుని ప్రశాంతంగా ఎవరి ఇండ్లల్ల కు వారు వెళ్ళొచ్చని తెలిపారు. మేడారంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. క్యూలైన్లు మేడారం గద్దెల ప్రాంగణం, ఆర్టీసీ బస్టాండ్, చిలకలగుట్ట, రెడ్డిగూడెం, జన సందోహం అధికంగా ఉండే ప్రాంతాలలో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసర సీఐ వంగ శంకర్, పసర ఎస్సై కరుణాకర్ రావు, స్థానిక ఎస్సై వెంకటేశ్వరరావు, సిఆర్పిఎఫ్, సివిల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీనిధి లోన్స్‌లో భారీ అవకతవకలు !

• మహిళా పొదుపు సంఘం లీడర్ల ప్రమేయం లేకుండానే రూ.3లక్షల94 వేలు ట్రాన్స్ఫర్ ?

నవతెలంగాణ-కన్నాయిగూడెం



మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో శ్రీనిధి లోన్స్ వ్యవహారంలో లక్షల్లో అవకతవకలు జరిగాయి. దీనిపై గ్రామ ఐక్య సంఘం సభ్యులు గ్రామంలోని మహిళా పొదుపు సంఘాల సభ్యులు శ్రీనిధి మేనేజర్ మహేష్, ఏపిఎం సత్యనారాయణ, సిఎ శ్రీధర్ ఐకెపి అధికారులను నిలదీశారు. గ్రామంలోని మహిళా పొదుపు సంఘం సభ్యుల వివరాల ప్రకారం లక్ష్మీపురం గ్రామంలో శ్రీరామ ఆంజనేయ గ్రామ ఐక్య సంఘం 18 మహిళా సంఘాలతో ఉంది. ఈ క్రమంలో కొన్ని మహిళా పొదుపు సంఘాలు గ్రామైక్య సంఘం నుండి శ్రీనిధి లోన్స్ తీసుకున్నాయి. వారి అప్పును కూడా నెల నెల చెల్లించుకుంటూ వెళుతున్నారు. ఈ క్రమంలో కొన్ని మహిళా సంఘాలు శ్రీనిధి లోన్ కట్టలేకపోయాయి. కొన్ని మహిళా పొదుపు సంఘాల శ్రీనిధి లోన్ పెండింగ్ ఉండడంతో గ్రామంలోని అప్పు ఉన్న ,అప్పు లేని అన్ని సంఘాల నుండి మహిళా పొదుపు సంఘాల లీడర్ల ప్రమేయం లేకుండా ఇందిరా క్రాంతి అధికారులు, శ్రీనిధి అధికారులు, బ్యాంకు అధికారులు కలిసి ప్రతి సంఘం నుండి రూ.30 వేల నుండి రూ.50 వేల వరకు డబ్బులను శ్రీనిధికి ఎకౌంటుకు ట్రాన్స్ఫర్ చేసినట్టు మహిళా సంఘాల సభ్యులు ఆరోపిస్తున్నారు. అలాగే శ్రీనిధి అప్పు ఉన్న సంఘం శ్రీనిధి లోన్ అప్పు కట్టినప్పటికీ తక్కువ రూపాయలు కట్టినట్టు అవినీతి లెక్కలు చెబుతున్నారని వాపోతున్నారు. ఈ తతంగం రెండు నెలలుగా జరుగుతున్నా ఐకెపి అధికారులు మాత్రం ఎటు తేల్చలేక పోతున్నారు. దీంతో ఐకెపి అధికారుల హస్తం ఉందని ఆరోపిస్తున్నారు. దీనిపై శ్రీనిధి అధికారులు కూడా అప్పు ఉన్న సంఘం నుండి అప్పు లేని సంఘం నుండి దాదాపు రూ.3 లక్షల94వేలు మహిళా పొదుపు సంఘాల నుండి శ్రీనిధి అకౌంట్ కి ట్రాన్సుర్ చేశామని పేర్కొంటున్నారు. అవసరం అయిత మళ్లీ మహిళా పొదుపు సంఘం అకౌంట్ కి ట్రాన్స్‌ఫర్ చేస్తామని మహిళా పొదుపు సంఘం సభ్యులకు చెప్పడం గమనార్హం. దీని వెనక పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని లక్ష్మీపురం మహిళా పొదుపు సంఘం సభ్యులు ఆరోపిస్తున్నారు. కలెక్టర్ చొరవ తీసుకొని విచారణ జరిపి అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని సంఘాల సభ్యులు కోరుతున్నారు.

'దళితబంధు'తో ఆర్థికంగా స్థిరపడాలి : ఎమ్మెల్యే అరూరి రమేష్

నవతెలంగాణ - ఐనవోలు



దళిత బంధు పథకాన్ని సద్వినియోగంయ చేసుకుని దళితులు ఆర్థికంగా ఎదగాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, అరూరి రమేష్ అన్నారు. ఐనవోలు మండలం పెరుమాండ్ల గూడెంకు చెందిన లబ్ధిదారులకు దళితబంధు ద్వారా మంజూరైన 9ట్రాక్టర్లను హన్మకొండ హంటర్ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధి పొందటమే కాకుండా మరో నలుగురికి ఉపాధి కల్పించాలని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దళితుల సంక్షేమం కోసం ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. దళితులు బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, ఎంపిపి మార్నెని మధుమతి, ఎస్సి కార్పొరేషన్ ఈడీ మాధవి, జడ్పి కో ఆప్షన్ ఉస్మాన్ అలీ, మండల కో ఆప్షన్ గుంశావాలి, సర్పంచ్ రజిత, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చందర్ రావు, మండల అధ్యక్షుడు పోలేపల్లి శంకర్ రెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్, ఐనవోలు ఆలయ చైర్మన్ మజ్జిగ జైపాల్, మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఐనవోలు ఆలయ మాజీ చైర్మన్ మునిగాల సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జీవో-58 అమలు చేయాలి : సీపీఐ

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రభుత్వం నిండు అసెంబ్లీ సాక్షిగా జీవో నెంబర్ 58 ద్వారా పేదలకు ఇచ్చిన మాటను నిలబెటు కోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కల్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కారల్మార్క్స్ కాలనీ సిక్స్ ఇంక్లైన్ బ్యారెక్స్ ఎదురుగా సర్వే నంబర్ 280 ప్రభుత్వ భూమి లో పేదలు వేసుకున్న గుడిస వాసుల భూ పోరాటానికి సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎనిమిదేండ్ల పాలనలో భూపాలపల్లి నియోజకవర్గంలో ఏ ఒక్క పేదకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని అన్నారు. జీవో 58 ప్రకారం గుడిసె వేసుకున్న పేదలందరికీ పట్టాలిచ్చి ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడం లేదని మరో మార్గం లేక భూ పోరాట కార్యక్రమం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. హనుమకొండ, వరంగల్, పరకాల, రఘునాథపల్లి లాంటి అనేక ప్రాంతాల్లో పేదలు గుడిసెలు వేసుకున్నారని అన్నారు. భూపాలపల్లిలో ఈ పోరాటం ఐదవ రోజుకు చేరుకున్నదని అన్నారు. పేదలకు భూములు దక్కేంతవరకు గుడిసెవాసులకు అండగా ఉంటామన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సిఆర్ నగర్ బాంబులగడ్డలో 25 సంవత్సరాల క్రితం గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేదలకు కరెంటు, రోడ్లు, మంచినీరు ఇచ్చేంతవరకు అండగా నిలిచినట్టు గుర్తు చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సర్వే నంబర్ 280 ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న సుమారు 2500 మందికి ప్రభుత్వం ఇండ్ల స్థలాలకు పట్టాలు అందజేయాలని, పట్టాలు ఇచ్చేంతవరకు వెనక్కి తగ్గేదేలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుడుదుల వెంకటేష్, కొరిమి సుగుణ, సోతుకు ప్రవీణ్, క్యాతరాజ్ సతీష్, సీపీఐ కౌన్సిలర్ నూకల భూలక్ష్మి చంద్రమౌళి, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, రాజు , మహేందర్, పద్మ,రాజేశ్వరి, సునీత, సజన, అనిత, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీలు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

హక్కు పత్రాలు ఇవ్వాలి : ఎంసీపీఐ(యూ)



నవతెలంగాణ-ములుగు

రాష్ట్ర వ్యాప్తంగా పోడు రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి డిమాండ్ చేశారు. ఆదివారం ములుగులో జంగిలి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ములుగు జిల్లా కమిటీ సమావేశంలో రవి మాట్లాడారు. పోడు రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వాలు పోటీలు పడి విద్యుత్తు డిస్కములకు అనుమతులు ఇస్తూ ప్రజలపై ఏసీడీల పేరుతో అదనపు చార్జీల పేరుతో ఏప్రిల్ నుండి యూనిట్కు 30 పైసలు వసూలు చేసుకోవాలని అనుమతులివ్వడం సరికాదన్నారు. ఈ విధానానికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 3వ తేదీన బహుజన లెఫ్ట్ ఫ్రంట్ భాగస్వామ్య పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ల ముందు ధర్నాలు నిర్వహిస్తున్నామని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 60 గజాల ప్రభుత్వం స్థలం చూపించి ఇండ్లు నిర్మాణం చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కబ్జా దారుల నుంచి ప్రభుత్వ భూములు కాపాడుతున్న నాయకులను నర్సంపేటలో అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని, తక్షణమే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు మాడిశెట్టి మల్లయ్య,రాస రాజన్న, కామ రాజమల్లు, చెవుల సమ్మయ్య కామ రవి, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

తాడిచెర్లలో దొంగల హల్‌చల్.. ఇంట్లో చోరీ.. నగదు బంగారం మాయం ?..

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్ల లోని ఓ ఇంట్లో పట్టపగలే దొంగలు హల్చల్ సృష్టించారు. ఇంట్లోకి చొరబడి బీరువాలోని రూ 3.50 లక్షల నగదుతో పాటు మూడు తులాల బంగారం అపహరించిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. తాడిచర్ల గ్రామానికి చెందిన బాధితులు పన్నాల ఊశాలు,పోషక్క కథనం ప్రకారం తన కుమారుడు పన్నాల కుమార్ కు గతంలో సపదించిన మూడు తులాల బంగారంతో పాటు రూ 3.50 లక్షల నగదును ఇంట్లోని బీరువాలో భద్రపరుచుకుని వ్యక్తిగత పని పై ఊరికి వెళ్లి వచ్చి సాయంత్రం ఇంట్లో చూడగ వస్తువులు చిందరవందరగా పడి ఉన్నట్లు తెలిపారు. బీరువా తెరిచి చూడగా నగదు, బంగారం మాయం అయినట్లుగా గమనించి లబోదిబోమంటున్నారు. కాగా ఈ విషయం పై కొయ్యూరు ఎస్ఐ నరేష్ కు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



ఎస్పీ, ఏఎస్పిలకు సుధీర్‌యాదవ్ సన్మానం

నవతెలంగాణ - ములుగు

జిల్లా నుండి బదిలీ పై ఆర్టిసి విజిలెన్స్ ఎస్పీ గా వెళ్తున్న డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్‌ను, పదోన్నతి పై మంచిర్యాల్ డీసీపీగా వెళ్తున్న ఏఎస్పి సుదీర్ ఆర్ కేకఎను వారి కార్యాలయలలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గండ్రకోట సుదీర్ యాదవ్ ఆదివారం మర్యాదపూర్వకం గా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన తరువాత జిల్లా కు మొట్ట మొదటి ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు శాంతి భద్రతల పరిరక్షణ లో తన మార్క్ కనబరిచాడన్నారు. మేడారం జాతర సమయం లో అరుదైన పాత్ర పోషించారని అన్నారు. ములుగు జిల్లా కు వారి సేవలను అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



అందరూ పోస్టాఫీసులో ఖాతా ప్రారంభించాలి

• హసన్‌పర్తి ఎస్‌పీఎం బంగారు నాయుడు

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి సబ్ పోస్టాఫీసు పరిధి ఆయా గ్రామాలకు చెందిన ప్రతి ఒక్కరు పోస్టాఫీసులో ఖాతాలను ప్రారంభించాలని ఎస్‌పీఎం బంగారు నాయుడు అన్నారు. ఆదివారం హసన్‌పర్తి మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫీసులో పలు గ్రామాల నుంచి వచ్చిన నూతన పోస్టాఫీసు ఖాతాదారుల దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. పీఓ ఎస్బీ ఆల్ ఇండియా మహా లాగిన్ ఏక్ దిన్ మే ఏ కరోడ్ అకౌంట్స్ కోసం భారత తపాలా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు పోస్టల్ ఏక్ దిన్ మె ఏక్ కరోడ్ అకౌంట్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. పోస్టాఫీసులో పొదుపును అలవర్చుకోవడమే కాకుండా ప్రభుత్వ సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది పోతరాజు శ్రీకాంత్:, అజయ్, గోక్లె స్వరూప, అట్ల కర్నాకర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

• 55వ డివిజన్ కార్పొరేటర్ రజితవెంకటేశ్వర్లుయాదవ్

నవతెలంగాణ-హసన్‌పర్తి

అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజితవెంకటేశ్వర్లుయాదవ్ అన్నారు. 55వ డివిజన్ పరిధి భీమారం గ్రామంలో బ్యాంక్ కాలనీ రోడ్ నెంబర్ 11లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్ రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ 55వ డివిజన్ అధ్యక్షులు అటికం రవీందర్, జనరల్ సెక్రెటరీ నాయకపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సంగాల చిన్న, ఎర్రగట్టుగుట్ట దేవస్థానం డైరెక్టర్ భరత్, డివిజన్ యూత్ అధ్యక్షుడు గుంజే సాయికుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు రాయికంటి సురేష్, జిల్లా యూత్ నాయకులు ఆరేపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

కౌశిక్ రెడ్డి ని సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ - శాయంపేట

ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డినీ బీఆర్ఎస్ పార్టీ నుంచి, ఎమ్మెల్సీ పదవి నుండి వెంటనే సస్పెండ్ చేయాలని బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై పై ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఒక మహిళ గవర్నర్ పై అసభ్య పదజాలం వాడిన ఎమ్మెల్సీ కి బిజెపి నాయకులు, కార్యకర్తలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. ఇప్పటికైనా ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి గవర్నర్కు బెషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఐలాపూర్ సమ్మక్క సారలమ్మ జాతరకు ఏర్పాట్లు

• మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ పొడెం శోభన్

నవతెలంగాణ-కన్నాయిగూడెం

ములుగు జిల్లా తాడ్వాయి మినీ మేడారం, సమ్మక్క సారలమ్మ జాతర అలాగే కన్నాయిగూడెం, మండలం ఐలాపూర్, సమ్మక్క సారలమ్మ జాతర ఫిబ్రవరి 1 నుండి 4వరకు జరుగుతున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేసినట్టు మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ పోడెం శోభన్ తెలిపారు. సంబంధిత పనులను ఆయన ఆదివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. తెలంగాణ రాష్టంలోనే కాకా పక్క రాష్టాలైన ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర, రాష్ట్రల నుండి వస్తున్న ఆదివాసి గిరిజన దేవతలైన సమ్మక్క, సారలమ్మ జాతరకు వచ్చే సందర్శకుల కోసం బస్సు, త్రాగు నీరు, విద్యుత్, రోడ్డు రవాణా, సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఎలాంటి ఇబ్బందులు పడకుండా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు.

డిజిటల్ ఎంఎస్ఓల రాష్ట్ర అధ్యక్షుడిగా రమేష్ బాబు

నవతెలంగాణ-భూపాలపల్లి




తెలంగాణ మల్టీ సిస్టం ఆపరేటర్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా భూపాలపల్లికి చెందిన వేశాల రమేష్ బాబు ఎన్నికయ్యారు. శనివారం హైదరాబాద్ లోని హయత్ నగర్ లో తెలంగాణ రాష్ట్ర ఇండిపెండెంట్ ఎమ్మెస్వోల రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ క్రమంలో తెలంగాణ డిజిటల్ ఎంఎస్ఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా వేశాల రమేష్ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం రమేష్ బాబు విలేకర్లతో మాట్లాడుతూ బ్రాడ్ కాస్టర్లు వినియోగదారుల పై భారం మోపేలా రేట్లు పెంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక రేట్లను నియంత్రించడం లేదన్నారు. ట్రాయ్ రేట్లు తగ్గించని యెడల దశలవారీగా ఆందోళన నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శత్కుర్, కార్యదర్శి విద్యాసాగర్, కృష్ణ, నాగేందర్ లక్ష్మణ్, వెంకట్రావు, అశోక్,సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ





నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే హరిప్రియా



నవతెలంగాణ-గార్ల

మండలంలోని రాజు తండా గ్రామానికి చెందిన బానోత్ పాప చంద్-వీరమ్మ దంపతుల కుమారుడు వివాహానికి ఆదివారం ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరి ప్రియా-హరి సింగ్ నాయక్ దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య రాంబాయి హరిలాల్, ఎంపిటీసిల ఫోరం మండల అధ్యక్షుడు శీలం శెట్టి రమేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు రంగనాథ్, మండల నాయకులు బి.రాములు, మాజీ సర్పంచ్ జె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.


నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన గడ్డిభూమయ్య-కొమరమ్మ కుమారుడు గడ్డి కుమార్ యాదవ్ వివాహ విందు కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమీర్‌శెట్టి వీరేందర్,బారసమండల అధ్యక్షుడు జగన్మోహన్ మోహన్ రెడ్డి, టిఎస్ సీడ్స్ మాజీ మాజీ డైరెక్టర్ ఆర్షుల సంపత్ రెడ్డి, రైతు బంధు సమితి సభ్యులు ముదశని వెంకట్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు సుధీర్, జిల్లా నాయకులు జోన్నగొని సుదర్శన్ గౌడ్, కిష్టయ్య గౌడ్, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ కిట్ల పంపిణీ



నవతెలంగాణ-బయ్యారం

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య సహకారంతో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి వాలీబాల్ క్రీడల పోటీలకు వాలీబాల్ కిట్లను ఆదివారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ నందు క్రీడాకారులకు మండల నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు రెంటాల బుచ్చిరెడ్డి,నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు, పోలె బోయిన వెంకటేశ్వర్లు, నంధగిరి భద్రయ్య, వున్నం రామారావు, కోల్ల మన్మధరావు, నద్దునూరి లింగయ్య, బోయిన లింగయ్య, మండ నాగరాజు, పోతుగంటి సుమన్, పెద్దినేని వెంకటేశ్వరరావు, బిక్క వెంకటేశ్వరరావు, భూక్యా హరిరాం, జక్కుల దేవేశ్వరరావు, సీత్యా, బుడియా బాబు, బొల్లి వెంకటకృష్ణ, నాగిరెడ్డి, చంటి, చిర్రా ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.


క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని గంధంపల్లి గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ క్రికెట్ క్లబ్, గంధంపల్లి వారి ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా సాయి గంధంపల్లి ప్రీమియర్ లీగ్ జీపీఎల్ షేషన్-1 టోర్నమెంట్‌ను ఆదివారం ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరి సింగ్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్‌ను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీ తాత గణేష్, సర్పంచ్ ఇర్ప మమత, గ్రామ శాఖ అధ్యక్షులు రావూరి శరత్ బాబు, రైతుబంధు కోఆర్డినేటర్ రాయల రాజేష్, నాయకులు దాసరి రాము, నరసయ్య, రసూల్, నవీన్, రామారావు, రఘుపతి, రంజిత్, తరుణ్, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుంది



నవతెలంగాణ-తొర్రూరు

ఆత్మ రక్షణకు కరాటే విద్య దోహద పడుతుందని రాష్ట్ర కరాటే అధ్యక్షుడు ఊరుకొండ చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని యతి రాజారావు పార్కులో శ్రీధర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు కరాటే అధ్యక్షుడు చంద్రశేఖర్ అందజేశారు. 40మంది విద్యార్థిని, విద్యార్థులు కరాటే టెస్టులో పాల్గొనగా 12 మంది బ్రౌన్ బెల్ట్‌లో, 28 మంది విద్యార్థులు ఆల్ కలర్ బెల్ట్‌ల విభాగాల్లో ఉత్తీర్ణత సాధించారని, విద్యార్థులకు కరాటే శిక్షణను అందించిన మాస్టర్ సోమ శ్రీధర్‌ను అభినందించారు. కరాటే నేర్చుకోవడం ద్వారా ఆత్మరక్షణ, ఆత్మ విశ్వాసం పెంపొందించుకోవచ్చని తెలిపారు. నిరంతరం సాధన చేయడం వలన క్రమశిక్షణ, ఏకాగ్రతను పెంపొందించుకోవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వింజమూరి సుధాకర్, వాకర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు పెదగాని సోమయ్య, పెదగాని కళావతి సోమన్న, ఫౌండేషన్ అధ్యక్షురాలు పెదగాని కళావతి,వాకర్స్ ప్రతినిధులు వల్లపు మహేష్, గణపురం రామకృష్ణ, సోమ రాములు, కరాటే విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య రక్షణలో గ్రామీణ వైద్యుల పాత్ర కీలకం


రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

ప్రజారోగ్య పరిరక్షణలో గ్రామీణ వైద్యుల పాత్ర కీలకమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని వెలికట్ట శివారు శ్రీనివాస గార్డెన్‌లో రాష్ట్ర ఆర్ఎంపి.పిఎంపీల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్లను ఆర్ఎంపిల సంఘం మండల అధ్యక్షుడు గొడిశాల నవీన్, ఆర్ఎంపీలతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడడంలో గ్రామీణ వైద్యుల కృషి ఎనలేనిదని, గ్రామీణ వైద్యుల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకు వెళ్తానని హామీనిచ్చారు.ఆర్ఎంపీలకు ప్రభుత్వ పరంగా గుర్తింపు లభించేలా కృషి చేస్తానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగానికి పెద్దపీట వేస్తున్నదని, ఇందులో భాగంగా వైద్య సేవలను మరింత విస్తృతం చేసేందుకు చర్యలు చేపడుతున్నదన్నారు.రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆర్ఎంపీల సమస్యలను ప్రస్తావించాలని మంత్రిని ఆర్ఎంపీలు కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్షుడు షేక్ అంకూస్, జిల్లా సహాయ కార్యదర్శి దొంతు సత్యం, డివిజన్ కోశాధికారి అంబదాసు, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు రామ సహాయం కిషోర్ రెడ్డి, రైతు సమితి మండల కోఆర్డినేటర్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు కోఆర్డినేటర్ పంజా కల్పన, ఆర్ఎంపీ సంఘం కోశాధికారి రాగి జగదీష్, ప్రధాన కార్యదర్శి కళాధర్,వర్కింగ్ ప్రెసిడెంట్ శీలం రవీందర్, సలహాదారులు విద్యాసాగర్, సారయ్య,శీలం లింగన్న,పంజాల శంకర్,కమిటీ సభ్యులు రవి, కుమార్, ప్రకాష్, కమలాకర్, నిమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-బయ్యారం

ప్రగతిశీల మహిళా సంఘం మూడవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఊకె పద్మ అన్నారు. మండలంలోని సుద్దరేవులో ఆదివారం జరిగిన మండల మహాసభలో ఆమె మాట్లాడుతూ ప్రగతిశీల మహిళా సంఘం(పిఓడబ్ల్యూ) నాలుగు దశాబ్దాలకు పైగా స్త్రీ పురుష సమానత్వాన్ని, అన్ని రంగాలలో సమభాగస్వామ్యాన్ని కోరుతూ స్త్రీలపై సాగుతున్న అణిచివేతను, శ్రమ దోపిడిని రద్దు చేయాలని, స్త్రీల హక్కుల పరిరక్షణ కోసం, కుల, వర్గ, మత, జాతి వివక్షలకు వ్యతిరేకంగా నిరంతరం మహిళా ఉద్యమాలతో పాటు సమాజంలో జరుగుతున్న అనేక సమూహాల పోరాటాల్లో భాగస్వామ్యం అవుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో మహిళల పాత్ర అమోఘమని, దాంట్లో పిఓడబ్ల్యూ క్రియాశీలక పాత్ర పోషించిందని అన్నారు. కేంద్రంలో బిజెపి హిందుత్వ ఫాసిస్టు పాలన నడుస్తుందని, దీనికి వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. అనంతరం 14 మందితో మండల కమిటీని ఎన్నుకున్నారు. పిఓడబ్ల్యూ బయ్యారం మండల ప్రధాన కార్యదర్శిగా ధనసరి కుమారి, అధ్యక్షులుగా ఎ. కోటమ్మ జాయింట్ కార్యదర్శిగా కల్తీ కృష్ణవేణి, ఉపాధ్యక్షులుగా కుంజ నరసమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

గుమస్తాల సంఘం అధ్యక్షునిగా మల్లేశం

నవతెలంగాణ-కాశీబుగ్గ

వరంగల్ గ్రేయిన్ మార్కెట్ గుమస్తాల సంఘం అధ్యక్షునిగా ఇనుముల మల్లేశం మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఏనుమాముల మార్కెట్‌లో జరిగిన సంఘం మహాసభ అనంతరం గుమస్తాల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఇనుముల మల్లేశం కార్యనిర్వాక అధ్యక్షునిగా పుప్పాల రాజేందర్ ఉపాధ్యక్షులుగా ముత్తినేని శ్రీనివాస్, ఇనుముల అరుణ్ కుమార్, పోశాల నగేష్, ఎల్లయ్య, కార్యదర్శులుగా సుంచు జగదీశ్వర్, రాజేందర్, బిక్షపతి, మల్లయ్య, కోశాధికారిగా ఇనుముల వైకుంఠం, ఆర్గనైజర్లు కరుణాకర్, చందర్, వేణు, సదానందం,మురళికమిటీ సభ్యులుగా సుధీర్, సుధాకర్, వంశీలు ఎన్నికయ్యారు.

నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు యోధుడు నర్సయ్య

సీపీఎం అధ్వర్యంలో ఘనంగా తాళ్లూరి 9వ వర్ధంతి



నవతెలంగాణ-గార్ల

ప్రజలకు ఏ సమస్య వచ్చినా క్షణంలో ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలలో నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు యోధుడిగా తాళ్లూరి నరసింహరావు నిలిచారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరి నరసింహరావు(నర్సయ్య) 9 వర్ధంతి కార్యక్రమాన్ని మండలంలోని బుద్దారం గ్రామ చౌరస్తాలోని నర్సయ్య స్థూపం వద్ద సిపిఎం అధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాగం లోకేశ్వరావు అధ్యక్షత జరిగిన వర్ధంతి సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ ధనిక వర్గంలో పుట్టిన నర్సయ్య సిపిఎం ఇల్లందు డివిజన్ నాయకులుగా,గార్ల మండల సీనియర్ నాయకులుగా ఉంటూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని అన్నారు. బుద్దారం పంచాయతీలో ఏ సమస్య వచ్చిన వెంటనే స్పందిస్తూ వందలాది మంది ప్రజలను సమీకరించి ఆందోళనలు, పోరాటాలు చేసి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేసే వారిని అన్నారు. అటు నాయకుడుగా, ఇటు ప్రజానాట్యమండలి కళాకారుడిగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ఉద్యమాలకు రూపకల్పన చేసే వారిని అన్నారు. ఈ ప్రాంతంలో ప్రజలను పెద్ద ఎత్తున భూ పోరాటాలు నిర్వహించి గిరిజనులు, దళితులకు ఇండ్ల స్థలాలు, సాగు భూములు ఇప్పించారని అన్నారు.బుద్దారంపంచాయతీలో ఇండ్ల స్థలాలు నర్సయ్య చేసిన పోరాటానికి స్ఫూర్తిగా గుడిసెలువేసుకున్న దళిత ప్రజలు తాళ్లూరి నర్సయ్య నగర్ అని పేరు పెట్టుకుని అభిమానాన్ని చాటుకున్నారని తెలిపారు.తుది శ్వాస వరకు ఆదర్శవంతమైన కమ్యూనిస్టుగా సాధారణ జీవితం గడిపిన నర్సయ్య రైతులు, పేదలు, అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన నర్సయ్య ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ముందుగా నర్సయ్య చిత్ర పటానికి పూల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ వర్ధంతి సభలో జిల్లా, మండల నాయకులు సిపిఎం భూక్య హరి, జి.రాజారావు, ఎ.వీరాస్వామి, సిహెచ్.ఎల్లయ్య,ఐ.గోవింద్,యం.శాంతికుమార్, ఎస్.కె.బాజీ,మోహన్, ఎస్.వెంకటేశ్వర్లు, ఇ.రాము, బి.లక్ష్మయ్య, వి.కొండయ్య, మాజీ సర్పంచ్ బి.రాందాస్, లాయర్ హరి, డోర్నకల్ మండల సిపిఎం నాయకులు యూ.వెంకటేశ్వర్లు, డి.మల్లేశం, బి.వీరాస్వామి,వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

మహిళా సాధికారతే సీఎం కేసీఆర్ ధ్యేయమని, దేశంలోనే తెలంగాణ మహిళలు ఆదర్శం కావాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని వెలికట్ట శివారు శ్రీనివాస గార్డెన్‌లో సెర్ప్, శ్రీనిధి సంస్థల ఆధ్వర్యంలో తొర్రూరు, పెద్ద వంగరం మండలాల మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ శిబిరం ప్రారంభమైంది.ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలను వృద్ధిలోకి తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, మహిళల అభివృద్ధి లక్ష్యంగా సెర్ప్, స్త్రీనిధి సహకారంతో రాష్ట్రంలో మొదటిసారిగా పాలకుర్తి నియోజకవర్గంలోనే కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించామని తెలిపారు. జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ మహిళలు ఉపాధి పొందేందుకు కుట్టు శిక్షణ దోహదపడుతుందని తెలిపారు. మహిళా సంఘాల ద్వారానే ధాన్యం ఇతర పంటల ఉత్పత్తులను కొనుగోలు చేయిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సన్యాసయ్య, ఎంపీపీలు తూర్పాటి చిన్న అంజయ్య, ఈదురు రాజేశ్వరి, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మహిళా సంఘాల నాయకులు నాగమణి, రేణుక, విజయ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, నాయకులు కిషోర్ రెడ్డి, సోమ నర్సింహారెడ్డి, సురేందర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, రామిని శ్రీనివాస్, అంకూస్ తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ కోతలపై రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-నర్సంపేట

కరెంట్ కోతలను నిరసిస్తూ సీపీఐ(ఎం), రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మండలంలోని ఆధ్వర్యంలో ఆదివారం మహేశ్వరంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. లక్నెపెల్లిలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ కరెంట్ కోతల వల్ల పంటలకు సాగు నీరందక ఎండిపోతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అప్రకటిత కరెంట్ కోతలను ఎత్తివేయాలని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసి పంటలు కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బీ.మల్‌హల్‌రావు, కట్కూరి శ్రీనివాసరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణను అరికట్టాలి



నవతెలంగాణ-నర్సంపేట

ప్రభుత్వ భూముల ఆక్రమణలను అరికట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఐ మండల సమితి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు ఎక్కడికక్కడా కబ్జా చేస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో పేదలు గుడిసెలు వేస్తే మాత్రం పోలీసులచే అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురిచేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం కేసులను ఎత్తివేసి ఆక్రమణలను అరికట్టాలని లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, జిల్లా సమితి సభ్యులు మియాపురం గోవర్ధన్, నాయకులు ఇల్లందుల సాంబయ్య, పాల కవిత, ఐత యాకోబు, గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి


ఎంపీపీ ఈదురు రాజేశ్వరి

నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్, శ్రీనిధి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణను మహిళాలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య అన్నారు. ఆదివారం తొర్రూర్‌లోని శ్రీనివాస్ గార్డెన్‌లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు. మండల వ్యాప్తంగా మహిళలు కుట్టు మిషన్ శిక్షణ శిబిరానికి భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా చిట్యాలలో ఎంపీపీ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం మహిళలకు ఆర్థికంగా చేయూత అందించేందుకు అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ సుధాకర్, మత్స్య శాఖ నాయకులు పిట్టల వెంకటేశ్వర్లు, ఈదురు మోహన్, మహేందర్, సీఏలు తోట స్వాతి, రాయిపెల్లి మమత, పులుగుజ్జా రమ, ఆశా వర్కర్లు పులుగుజ్జా శోభ, ఈదురు సునిత పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-చిన్నగూడూరు

నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి నిలుస్తుందని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఎమ్మెల్యే తన నివాసంలో ఆదివారం నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ధారాసింగ్, చెన్నయ్య, కొమురెల్లి, మల్లేష్, మరిపెడ మాజీ మండల కో ఆప్షన్ ఆయుబ్ పాషా, గౌరీష, ఉప్పలయ్య, శ్రీరాములు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కవులు సమాజానికి జవసత్వాలు


ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్



నవతెలంగాణ-నరసింహులపేట

కవులు సమాజానికి జవసత్వాలు అని ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దనాగారం గ్రామంలో ఎస్‌కెఎస్ వేడుకల మందిరంలో వికాస వేదిక సాహిత్య సంస్థ మహబూబాద్ జిల్లా ఆధ్వర్యంలో శతాధిక కవి సమ్మేళనం 2023వ సంవత్సరాన్ని పురస్కరించుకొని నాలుగు పుస్తకాలను ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కవితలు జీవిత కవిసమ్మేళనాలు నిర్వహిస్తూ,ప్రజల్లో సామాజిక దృక్పథానిపై చైతన్యం కలిగిస్తూ మహానగరాలలో కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా కవి సమ్మేళనాలు, పుస్తకాల ఆవిష్కరణలను చేయాలని ఆయన కోరారు.మంచిపూలు అనేపుస్తకాన్ని రచించిన రచయిత ఎండి జహీరుద్దీన్, సాధనాల రచించిన సాధనాల సాహితీ సౌరబాలు, గుండె చప్పుడు రచించిన కొంపల్లి రామయ్యలెనిన్ శ్రీనివాస్ రచించిన కలలు చెదిరిన కళ్ళు అనే నాలుగు పుస్తకాలను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టేకుల సుశీల యాదగిరిరెడ్డి,స్టేజి సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి,పెద్దనాగారం గ్రామ సర్పంచ్ పులిచింతల కళావతి, వికాస వేదిక అధ్యక్షుడు సాధనాల వెంకటస్వామి, ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ చలమల్ల వెంకటేశ్వర్లు,జాషువా సాహిత్య వేదిక అధ్యక్షుడు మువ్వ శ్రీనివాసరావు, ముక్క సత్యనారాయణ,కొంపల్లి రామయ్య,ఎండి జహురుద్దీన్, కొమ్ము పుల్లయ్య,ఆంగోతు జయ వాసు,కొత్త శంకర్ రెడ్డి, నామవరపు కాంతీశ్వరరావు, మలిశెట్టి కృష్ణమూర్తి, లెనిన్ శ్రీనివాస్ ఉన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-లింగాలఘనపురం

ప్రభుత్వ జూనియర్ కళాశాలను మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివారం బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లింగాలగణపురం మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ మంజూరు విషయం గురించి ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యను మర్యాదపూర్వకంగా కలసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు శ్రీవారి, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, కేమిడి యాదగిరి, వెంకటేష్, శ్రీనివాస్, నాగరాజు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

1న సబ్ స్టేషన్ ముట్టడి : సర్పంచ్ యుగేందర్

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు సబ్ స్టేషన్ పరిధిలో తండాల్లో విద్యుత్ అంతరాయానికి,త్రీపేస్ అంతరాయంతో 16తండాల వాసులు, రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నిరసనగా వచ్చే నెల 1న సబ్‌స్టేషన్ ముట్టడి, ధర్నా, రాస్తారోకోను విజయవంతం చేయాలని అన్నారు. అధిక సంఖ్యలో ప్రజలు, రైతులు తరలి రావాలని తూర్పు తండా ఉపసర్పంచ్ బానోతు యుగేందర్ పిలుపు నిచ్చారు.



24 గంటల కరెంట్ ఉత్తదేనా...?

కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బోంపెల్లి దేవేందర్ రావు

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ప్రధాన హామీగా రైతులకు ఇచ్చిన ఇరువై నాలుగు గంటలు విద్యుత్ ఇస్తామన్న మాట నీటిమూట గానే మిగిలపోయిందని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బోంపెల్లి దేవేందర్‌విమర్శించారు. గీసుగొండ మండలంలోని కోనాయమాకుల సబ్ స్టేషన్ ముందు ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి ఏఈకి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైతులకు సీఎం కేసీఆర్ ఎన్నికల హామీగా 24 గంటలు కరెంటు ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. అన్నదాత కష్టాలను పట్టించుకోని తెలంగాణ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోవడం ఖాయం అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించకుంటే రెండు మూడు రోజుల్లో మంత్రులు, ఎమ్మెల్యేల నివాసాలను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే చెల్లుతుందన్నారు. దేశంలో కంటి రెప్పపాటు కరెంటు పోకుంట 24 గంటలపాటు నాణ్యమైన కరెంటు ఇస్తామని చెప్పున్నారు. కానీ ఇది అబద్ధం. 24 గంటల కరెంటు ఎక్కడ రావడం లేదు..? కళ్ళున్న కబోదులా?.. చెవుల్లో సీసం పోసుకున్నారా? గ్రామంలో కరెంటు వస్తుందా..? రావడం లేదా..? మీకు తెలియడంలేదా..? అనిప్రశ్నించారు. ఏసిడి పేరుతో అడ్డగోలుగా కరెంటు చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గీసుగొండ ఎంపీపీ భీమగాని సౌజన్య, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మనపెల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు చాడ కొమురా రెడ్డి, రుద్ర ప్రసాద్, అప్పని కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.


విద్యుత్ కోతలపై రైతుల ర్యాలీ



నవతెలంగాణ-సంగెం

మండలంలోని తీగరాజుపల్లి సెంటర్ నుండి సబ్ స్టేషన్ వరకు ఆలిండియా కిసాన్ ఫెడరేషన్ (ఏఐకేఎఫ్) రైతు సంఘం ఆధ్వర్యంలో కరెంటు కోతలకు వ్యతిరేకంగా రైతులు ర్యాలీ నిర్వహించారు. నాణ్యతమైన విద్యుత్ అందించాలని రైతు పంటలలో ఎండిపోకుండా చూడాలని సరైన టైమ్‌కు విద్యుత్ అందించాలని ఎన్టీఆర్ విగ్రహం నుండి కరెంటు సబ్ స్టేషన్ వరకు రైతు సంఘం ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి సబ్‌స్టేషన్ ముందు ధర్నా చేశారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఎండి ఇస్మాయిల్, గోనె రామచందర్ మాట్లాడుతూ గత వారం రోజుల నుంచి ఎప్పుడు వస్తుందో..? ఎప్పుడు పోతుందో..? రైతులకు తెలియకుండా పోయిందన్నారు. రాత్రిపూట కరెంటు ఇవ్వడం వలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఇట్టి విషయాన్ని విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్తే ఆ అధికారులు మాకు ఏం తెలియదు పైనుంచి ఎట్లా చెప్తే గట్ల వినాలని సమాధానం చెబుతున్నారన్నారు.ఒకపక్క ప్రభుత్వం విద్యుత్తు అంతరాయం లేదని చెప్పినప్పటికీ విద్యుత్తు అంతరాయం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతుల యొక్క పంటలకు నష్టం కలిగేలా విధంగా,పూర్తిగా ఎండిపోయే స్థాయిలో ఉన్నాయన్నారు. ఈ పంటల నష్టాలకు ప్రభుత్వ బాధ్యత వహించాలి. ఒక్కొక్క రైతు మినిమం రెండు ఎకరాలు, మూడెకరాలు మొక్కజొన్న విస్తీర్ణం సాగుచేశారు.అందులో వరి,మొక్కజొన్నకు లక్షరూపాయలు పెట్టుబడులు పెట్టి నష్టపోయే దశలో ఉన్నారన్నారు. ఇదే విధంగా కొనసాగితే రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులందరినీ, సమీకరించి భారీ ఎత్తున సబ్ స్టేషన్‌ల ముందు ప్రజా ఉద్యమాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎనబోతుల సాంబయ్య, రౌతు శ్రీనివాసు, దూడన్న, రవి, వెంకన్న పాల్గొన్నారు.

నవోదయ ప్రతిభా పరీక్షకు అనూహ్య స్పందన



నవతెలంగాణ-సంగెం

తరుణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించనున్న నవోదయ ఉచిత కోచింగ్ కోసం మండలంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆదివారం మండల కేంద్రంలోని విద్యాభారతి హై స్కూల్లో నిర్వహించిన ప్రతిభాపరీక్షకు అనూహ్య స్పందన వచ్చిందని తరుణి సంస్థ మండల కోఆర్డినేటర్ రణధీర్ తెలిపారు. విద్యార్థులతో వచ్చిన పేరెంట్స్‌కి కూడా నవోదయ స్కూల్స్‌లో ఉండే అత్యాధునిక వసతులు, ప్రత్యేకతలు, అప్లికేషన్ విధానం, సిలబస్ గురించి వివరించామన్నారు. ఇంకా అప్లై చేయని వారు ఉంటే 31 జనవరి చివరి తేదీ కావున త్వరగా అప్లికేషన్లు చేయాలని కోరారు. ఫలితాలను కూడా వారి తల్లిదండ్రులకు మెసేజ్ ద్వారా పంపించమన్నారు. టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఫిబ్రవరి మొదటి వారంలో ఉచిత శిక్షణ ప్రారంభిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాభారతి కరస్పాండెంట్ మైదంశెట్టి చందర్, తరుణి ఫ్యాకల్టీ పురుషోత్తంరెడ్డి, జీవన్, క్లస్టర్ కో-ఆర్డినెటర్స్ జ్యోతి, మౌనిక, లైబ్రేరీయన్ భవాని, వాలంటీర్స్ అశ్విని, మౌనిక, పితఃటి మౌనిక తదితరులు పాల్గొన్నారు.







సదరం సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని కాన్వాయిగూడెంలో నెలకొన్న దివ్యాంగుల సదరం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య ఆధ్వర్యంలో కలెక్టర్ శశాంకకు ఆదివారం వినతిపత్రం అందజేశారు. తొర్రూర్‌లోని ఓ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్‌ను ఎంపీపీ బృందం కలిసి దివ్యాంగుల సదరం స్లాట్ బుకింగ్ సమస్యల గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సదరం స్లాట్ బుకింగ్ సంఖ్యను పెంచి, సమస్యలు తలెత్తకుండా చూడాలని డీఆర్డీఏ పీడీని ఆదేశించారు. ఎంపీపీ వెంట బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్, మద్దెల ఆంజనేయులు,మండలయూత్ అధ్యక్షుడు కాసాని హరీష్, కన్వాయిగూడెం పార్టీ అధ్యక్షుడు కాసాని కుమార్, ఉపసర్పంచ్ తాండల చంద్రయ్య ఉన్నారు.

వాగ్దేవీలో గ్రాడ్యుయేషన్ డే



నవతెలంగాణ-వరంగల్

బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో పట్టభద్రుల వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. 2018-22వ సంవత్సరంలో బిటెక్ పూర్తి చేసుకున్న 859 మంది విద్యార్థులకు ముఖ్యాతిథిగా హాజరైన ఇన్ఫోసిస్ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ వీరలష్మ శ్రీధర్ మెడల్స్, పట్టాలు ప్రధానం చేశారు. ఈ వేడుకల్లో ఈఈఈ, ఈసీఈ, సీఎస్ఈ ఇతర విభాగాల్లో కళాశాల టాపర్‌లుగా నిలిచిన విద్యార్థులను, తల్లిదండ్రులను సత్కరించారు. పట్టాలు అందుకున్న విద్యార్థులు తమ చిరకాల వాంఛ నెరవేరిందని, ఆనందంగా ఫోటోలు దిగారు. తాము సాధించిన విజయాన్ని తమ కుటుంబ సభ్యులతో పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు.



ప్రజలందరికీ సహకారాన్ని అందిస్తా

మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ప్రజందరికీ అందుబాటులో ఉండి, తనవరకు సాధ్యమైనంత సహకారం ఎల్లవేళలా అందిస్తానని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామి, ఎల్లమ్మ దేవతలకు పట్నాలు సమర్పించే సందర్భంగా ముఖ్యాతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా కడియం యువసేన ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి ఘనంగా కడియంను ఆహ్వానించారు. ఆ దేవుని దీవెనలతో పాటు మీ అన్నదండలు మాకు ఉండాలని కమ్యూనిటీ భవనం ఎల్లమ్మ దేవాలయం నిర్మాణానికి సహకారం అందించాలని యాదవ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు కడియం శ్రీహరి మాట్లాడుతూ గ్రామ ప్రజలనుచల్లగా చూడాలని, ఆ దైవ దీవెనలతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని కోరుకున్నట్లు తెలిపారు. గతంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు తమ ఆధ్వర్యంలో జరిగాయని అన్నారు. మీరు కోరిన విధంగా నా సాయశక్తులా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కమ్యూనిటీ భవనం కోసం తన సొంత నిధులతో 15 రోజుల్లో మంజూరి ఇప్పిస్తానని,సంబంధిత వివరాలతో సంప్రదించినట్లైతే, త్వరిత గతిన పూర్తి అవుతుందని సూచించారు. అనంతరం లింగంపల్లి గ్రామంలో గీతా కార్మికుడు ఈదులకంటి కుమారస్వామి, చిల్పూర్ మండలకేంద్రంలో మాజీ సర్పంచ్ తోట రాజయ్య తల్లి కొమురమ్మ ఇటీవల మరణించగా బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మారేపల్లి తిరుమల, క్రిష్ణా మోహన్ రెడ్డి, ఎంపిటిసి మారేపల్లి లలితా దేవి, శ్యాం కుమార్ రెడ్డి, ఉపసర్పంచ్ సంతోష్ యాదవ్, కుల పెద్దలు కన్నెబోయిన కొమురయ్య, గట్టయ్య, కిష్టయ్య, శ్రీశైలం, సారయ్య, వీరస్వామి, వైస్ ఎంపిపి భూక్య సరితా నర్సింహ, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, ఎదునూరి రవీందర్, లోడెం రజిత రవీందర్, ఉద్దేమారి రాజ్ కుమార్, కొంగరి రవి, నాయకులు సూర్య నారాయణ, కడియం యువసేన గ్రామ అధ్యక్షులు ఎడ్ల ప్రశాంత్, ఉప అధ్యక్షులు ఎడ్ల శ్రీను, ప్రశాంత్, రాజు, శ్రీకాంత్, నరేష్, చిరంజీవి, సందీప్, సంపత్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

రెయిన్‌బో యూత్ నూతన కమిటీ

నవతెలంగాణ-తరిగొప్పుల



మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో గల రెయిన్బో యూత్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకొన్నారు. యువత అధ్యక్షుడిగా అంకం రాజు, ఉపాధ్యక్షుడిగా భోగం అనూప్ ఎన్నుకోవడం జరిగింది. అనంతరం యూత్ సభ్యులందరూ కలిసి సర్పంచ్ వీరేందర్, ఉప సర్పంచ్ అరుణ, స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి రెయిన్బో యూత్ డైరీ అందజేశారు. ఈ కార్యక్రమంలోని రాజు గౌడ్, రవి గౌడ్, అక్తర్, రాజేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న



నవతెలంగాణ-తొర్రూరు

పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న అన్నారు. ఆదివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఎల్‌వైఆర్ గార్డెన్ లో కస్తూరి పులేందర్ అధ్యక్షతన మండల పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న మాట్లాడుతూ ఇలాంటి సమ్మేళన కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆదేవిధంగా పద్మశాలీలు ఐక్యతతో ఉంటే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క పద్మశాలీలకు పెన్షన్ ఇవ్వాలని, మహబూబాద్ జిల్లాలో టెక్స్‌టైల్ పార్క్ నిర్మించడంతో పాటు పద్మశాలి బందు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ చందమల్లయ్య, డాక్టర్ కూరపాటి రమేష్, మార్త రమేష్ ,ఆలువల రామకృష్ణ,పెండం రమేష్, భూదారపు శ్రీనివాస్, కూరపాటి సోమయ్య, గడ్డం ఈశ్వర్, కోట వెంకటేశ్వర్లు, ఎనగందుల సంతోష్ కుమార్, అంకం సురేష్, చిలుక మారి భాస్కర్, రేగొండ వెంకటేశ్వర్లు, శ్రావణ్ కుమార్, గౌరీ శ్రీనివాస్, మహబూబాద్ జిల్లా మండలాల అధ్యక్షులు, వివిధ గ్రామాల పద్మశాలీలు పాల్గొన్నారు.


మృతి చెందిన కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని మదన తుర్తి గ్రామపంచాయతీ శివారులోని టీకే తండాలో గుగులోతు వెంకన్న కూతురు కళ్యాణి ఆదివారం మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ పరామర్శించి దహన సంస్కరణ ఖర్చుల నిమిత్తం 5000 ఆర్థిక సహాయాన్ని బిజెపి మండల అధ్యక్షుడు చందు రాజ్ కుమార్‌తో కలిసి అందించారు. మృతి చెందిన కుటుంబాన్ని ప్రతి ఒక్కరు ఆదుకోవాలని వారి కుటుంబానికి తన వంతు సహాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నల్లని శోభ, బిజెపి జిల్లాపార్టీ ఉపాధ్యక్షుడు నల్లని పాపారావు,సురేందర్, ముస్తఫా, శివసాయి, లక్ష్మణ్, దుస యాకన్న తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లపై కేసు నమోదు



నవతెలంగాణ-గార్ల

పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది.ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాలప్రకారం మండలంలోని బుద్దారం గ్రామంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు జరిపిన దాడిలో బుద్దారం గ్రామానికి చెందిన బొడ్ల వసంతరావు, గుగులోత్ నగేష్, గుగులోత్ రమేష్, వంకుడోత్ సురేష్, పాండు కుమార్‌లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 5600 రూపాయల నగదు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ బాలకృష్ణ ,సిబ్బంది శ్రీనివాస్, శ్రీను, రాము తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాల్లోకెల్లా భరత రాజ్యాంగమే గొప్పది

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ గుండా చంద్రయ్య

నవతెలంగాణ-నర్సింహులపేట





కులాలకతీత సామాజిక చైతన్యానికి కృషి చేసిన మహనీయుడు,దార్శనికుడు ఆదర్శప్రాయుడు డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ అని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ గుండా చంద్రయ్య అన్నారు. ఆదివారం మండలంలోని భోజ్జన్నపేట గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరయ్యారు. మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ చైర్మన్ బొల్లం రమేష్,ప్రధాన అర్చకులు నందనాచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించారు.అనంతరం బొజ్జన్నపేట గ్రామంలో ఇండియన్ డిఫెన్స్ అకౌంట్స్ సర్వీసెస్ అధికారి పిఎస్ మూర్తి, స్థానిక యువజన సంఘం నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆధునిక ప్రపంచ చరిత్రలో అంబేద్కర్ లాంటి గొప్ప మహనీయ వ్యక్తి లేడని అన్నారు. విదేశాల్లో బారిష్టర్, ఆర్థిక సంస్కరణలకు సంబంధించిన విద్యను అభ్యసించిన అంబేద్కర్ తన కొరకు కాకుండా తన దేశం కొరకు చరిత్రను మార్చడానికి భారత దేశానికి వచ్చాడని వచ్చి భారత రాజ్యాంగాన్ని రచించి దేశప్రజలకు అందించిన గొప్ప మహనీయ వ్యక్తి అని కొనియాడారు. దేశ సంపద మొత్తం ఒకరిద్దరి చేతుల్లోనే ఉందని అలా కాకుండా ప్రతి ఒక్కరు విద్యతోపాటు తమ యొక్క ఆర్థిక వృత్తిని ఎంచుకుని వ్యాపారంలోనే పెట్టుబడి పెట్టుకోవాలని బ్యాంకులలో దాచుకుంటే పెట్టుబడి మొత్తం కొంత మంది వ్యాపారస్తుల చేతిలోనే ఉంటుందని, బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక సహాయం అందించాలంటే బ్యాంకులు కొరివి పెడుతున్నాయని ఆయన అన్నారు. పొదుపు పెట్టుబడి తమ పిల్లలకు ఆర్థిక ప్రజాస్వామ్యానికి తోడ్పడుతుందని ఆయన అన్నారు. చిన్న గ్రామంలో ఇంటింటికి తమ వంతు ఆర్థిక సహాయం చేసుకొని అంబేద్కర్ విగ్రహం పెట్టుకోవడం హర్షనీయమని వారందరికీ అభినందనలు, కృతజ్ఞతలు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పీరినాకి రజిత, మహబూబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరుమాళ్ల గుట్టయ్య, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు, బిఎస్పి జిల్లా ఇన్చార్జి దార్ల శివరాజు అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు... గుడి కట్టించిన పుత్రులు...!





నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కన్న తల్లిదండ్రులను.. బతికుండగానే నిర్లక్ష్యంగా వదిలేస్తున్న ఈ రోజుల్లో... తల్లిదండ్రులను తాము బతికినంతకాలం కళ్లెదుటే నిలుపుకునే విధంగా...తల్లిదండ్రులకు పుత్రులు గుడి కట్టించిన అరుదైన ఘటన మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం కోమటిపల్లి శివారు జామ్లా తండాలో చోటు చేసుకుంది. కోమటిపల్లి గ్రామం మాజీ సర్పంచ్ గుగులోతు జమ్లా నాయక్ గత ఏడాది జనవరి 30న దివంగతలయ్యారు. అదే ఏడాది ఆగస్టు 17న జామలా నాయక్ సతీమణిబుగ్గి దివంగతురాలైంది. జామ్ల నాయక్ బుగ్గి దంపతుల కుమారులు భీమా నాయక్, భీమా నాయక్, లింభా నాయక్, వాగ్యానాయక్ తమ తల్లిదండ్రులు దివంగతులై ఏడాది గడిచిన నేపథ్యంలో తల్లిదండ్రుల విగ్రహాలతో గుడి కట్టించాలని నిర్ణయించి ఆ మేరకు లక్షన్నర వ్యయంతో తండా ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న స్థలంలో జాంలా నాయక్ బుగ్గి శిలా విగ్రహాలను ఏర్పాటు చేసి గుడి కట్టించారు. తమ తల్లిదండ్రుల విగ్రహాలతో తాము బతికున్నంత కాలం కళ్ళదుటే వారు ఉన్నట్టుగా భావిస్తున్నట్లు కుమారులు పేర్కొన్నారు. తాతా నాయనమ్మ విగ్రహాల ఏర్పాటుకు మనవడు మహేందర్ దగ్గరుండి ఏర్పాట్లు పూర్తి చేసి నాన్న, పెద్దనాన్న, చిన్నాన్నల ఆకాంక్షను నెరవేర్చినట్లు చెప్పారు. ఆదివారం జామలా నాయక్ బుగ్గి దంపతుల విగ్రహాలతో ఏర్పాటు చేసిన గుడిని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతికుండగానే తల్లిదండ్రులను పట్టించుకోని కొడుకులు ఉన్న సమాజంలో చనిపోయిన తల్లిదండ్రులను గుండెల్లో పెట్టుకొని నిలుపుకునే ఇలాంటి కొడుకులు ఉండటం ఎంతో అదృష్టం అన్నారు. దివంగత జామ్లా నాయక్ బుగ్గి శిలా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీలం యాకయ్య, మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నేత మురళి నాయక్, మాజీ సొసైటీ చైర్మన్ గడ్డం యాకమూర్తి, రావుల మల్లేశం, కూరెల్లి సతీష్, దివంగత జాంలా నాయక్, బుగ్గి దంపతుల రక్తసంబంధీకులు, తదితరులు పాల్గొన్నారు.



మహిళా హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాల వలన మహిళల హక్కులు కాలరాయటంతో పాటు, భద్రత లేక దౌర్జన్యాలు పెరిగి పోయాయని శ్రామిక మహిళలు తమ హక్కులు, భద్రత కోసం ఐక్యంగా పోరాడాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జి.సరోజ అధ్యక్షతన శ్రామిక మహిళ జిల్లా స్థాయి సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఉపేందర్ మాట్లాడారు.జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలు జీతం లేని సేవా, సంరక్షణ పనులు చేస్తున్నారని తెలిపారు. ఆరోగ్య సంరక్షణ, పౌష్టికాహారం అందించే పనులు చేస్తున్న స్కీంవర్కర్లను కార్మికులుగా గుర్తించకుండా కనీస వేతనాలు అమలు చేయకుండా ప్రభుత్వాలు శ్రమదోపిడికి పాల్పడుతున్నాయని విమర్శించారు. పని ప్రదేశాల్లో శ్రామిక మహిళలు వేతనాలు, గౌరవం, పదోన్నతుల విషయంలో తీవ్ర వివక్షకు, అవమానాలకు గురవుతున్నారని తెలిపారు. మహిళలు ఏమి ధరించాలి, ఎవరితో మాట్లాడాలనే విషయాలపై ఆంక్షలు విధిస్తున్నారని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రామిక మహిళల శ్రమకు తగిన గుర్తింపు ఇవ్వాలని, పురుషులతో సమానంగా కనీస వేతనాలు చెల్లించాలని, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేని వారికి ఇళ్ల స్థలాలు, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని,తమ సమస్యల పరిష్కారంతో పాటు హక్కుల పరిరక్షణకు శ్రామిక మహిళలు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ చింతా మౌనిక, కో కన్వీనర్లు గుగులోత్ సరోజ, తోట పుష్ప నాయకులు కష్టవేణి, సంధ్య, శోభ, ఉమా, భాగ్యమ్మ, ఋజన్య, రేణుక, అరుణ, స్వప్న, రవళి, లలిత, సునీత తదితరులు పాల్గొన్నారు

చెరువులో మునిగి కాడేద్లు మృతి

నవతెలంగాణ-గూడూరు



గూడూరు మండలంలోని చిన్న ఎల్లాపూర్ గ్రామ శివారు హేముతండా తండాకు చెందిన రైతు ధరంశోత్ శంకర్ చెందిన కాడేడ్లు చెరువులో మునిగి మృతి చెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు శంకర్ తన వరి పొలానికి నాటు వేయుటకు గొర్రుతోలి తిరిగి ఇంటికి తీసుకొస్తున్న క్రమంలో చెరువులో కడగడానికి వెళ్లగా ఆ చెరువులో ప్రమాదవశాత్తు కాడెద్దులు మునిగి చనిపోయినట్లు తెలిపారు. సుమారు ఆ రైతుకు లక్ష రూపాయల నష్టం జరిగిందని రోధిస్తూ తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర



మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన పాయిలి లింగమ్మ (55) అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యకర్తల కుటుంబాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు.ఆయన వెంట ఉపసర్పంచ్ ఎండీ ముక్తార్ పాషా, దాసరి శ్రీనివాస్, సీతా రాం నాయక్, హరికృష్ణ, అనపురం శ్రీనివాస్, వినోద్, కర్ణాకర్, బండి బుచ్చి రాములు, ఎరుకల సమ్మయ్య, చెరుకు సత్యం, ముత్తినేని సోమన్న ఉన్నారు.



జాహ్నవికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండల కేంద్రం నుండి పేద కుటుంబంలో పుట్టి నేషనల్ షూటింగ్ బాల్ పోటీలకు సెలెక్ట్ అయిన జాహ్నవికి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు మహబూబాబాద్ మాజీ జెడ్పిటిసి జన్నారెడ్డి పద్మజా వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో జాతీయ స్థాయికి ఎంపికైన జాహ్నవిని మాజీ జెడ్పిటిసి హెచ్.వెంకటేశ్వర్లతో కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామంలో పుట్టి నేషనల్ స్థాయికి ఎంపిక కావడం సంతోషకరమన్నారు. వేరే దేశంలో ఆడటానికి ఆర్థికంగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవద్దని ఉద్దేశంతో తన వంతుగా ఈ సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. అవసరమైతే ఆమెను వారి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిహెచ్ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమళ్ల గట్టయ్య, యాకయ్య,కొమురయ్య, యాకన్న, వెంకన్న, కొమురవెల్లి, ఆర్గనైజర్ కోల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



విద్యార్థులు సెల్ ఫోన్‌లో ఆటలు ఆడుతూ సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని కేసముద్రం మూడవ ఎస్సై ఎస్కే మహమ్మద్ అన్నారు. మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో ఆదివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆన్లైన్లో ఆటలు ఆడడం ద్వారా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయే అవకాశం ఉందన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930కు ఫోన్ చేయాలని, అమ్మాయిలను ఈవ్ టీజింగ్ చేసినా 100కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.సి రమేష్, పిసిలు బాబు, రజితలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని కడవెండి గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల కడవెండి 2002-03 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం పూర్వ విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఇందులో విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు అందరూ పాల్గొనడం జరిగింది. విద్యార్థులు 20 సంవత్సరాలు గడిచిన సందర్భంగా తమ బాల్య స్మృతులు జ్ఞాపకాలను అనుభవాలను పంచుకున్నారు.పూర్వ విదాభివృద్ధిని మెచ్చుకుంటూ పలువురికి సహాయ సహకారాలు అందించాలన్నారు. అనంతరం గురువులు ఇంద్రసేనారెడ్డి, రామచంద్రు, మల్లారెడ్డి, నర్సింగరావు, సాల్మన్ రాజు, తిరుపతయ్య, సావిత్రి, రవీందర్ రెడ్డి, సుధాకర్, పుల్లారెడ్డి, చక్రపాణి, శ్రీను, గ్రామ సర్పంచ్ పోతిరెడ్డి బెల్లెనారెడ్డి లీనారెడ్డి, ఎంపీటీసీ దుబ్బాక కవిత రత్నాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకన్న, సతీసమేతంగా శాలువలతో పూలదండలతో సత్కరించింది షీల్డ్‌లను బహుకరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నల్ల రాజు, నక్క రమేష్, పాముకుంట్ల శ్రీను, పెద్ది సంతోష్, గుమ్మడవెల్లి రవి, కత్తుల ప్రభాకర్, పస్నీర్ మహేష్, పడమటింటి శోభనబాబు, ఆస్నాల సురేష్, దుక్కిడి రాజు, బాస్కర్, ధర్మాజీ, ధారగాని, అనిత, మంజు, అనిత, కోమల, మల్లేశ్వరి, భారతి తదితరులు పాల్గొన్నారు.



మోడీ ఫ్యాసిస్టు విధానాలు నశించాలి : సీపీఎం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



కేసముద్రం మండలం కల్వల గ్రామంలో కావటి నరసయ్య అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం రైతు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలన్నారు. కేంద్రంలో బిజెపి రెండోసారి అధికారంలోకి వచ్చేముందు మేము గెలిస్తే నిరుద్యోగ సమస్య ఉండదని సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి 8 ఏళ్ళు గడుస్తున్నా ఉద్యోగాలు ఇచ్చుడు లేదుగానీ ఉన్న ఉద్యోగాలు పోతున్నాయన్నారు. మరోవక్క ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేస్తూ కార్మికులు, ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కెసిఆర్ పోడు రైతులకు పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని, కౌలుదారులకు బ్యాంకు రుణాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఇల్లు నిర్మించుకునే ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే రాబోయే కాలంలో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నిర్మాణ బాధ్యులు గునిగంటి రాజన్న, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మొడెం వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, బొబ్బాల యాకుబ్ రెడ్డి, చాగంటి కిషన్, జల్లే జయరాజ్, వేల్పుగొండ సావిత్ర, జాటోత్ వెంకన్న, తాడబోయిన శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మతాలకతీతంగా సమ్మి గౌడ్ సేవలు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



కేసముద్రం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షతన క్యాలెండర్ ను ఆదివారం ఆవిష్కరించారు. బీఆర్ఎస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ శాంతి,ప్రేమ,సహనం కలిగి ఉండి సేవా ధృక్పథంతో మతాలకతీతంగా క్రైస్తవ సోదరి సోదరీమణులకు ఎల్లవేళలా సహాయర్థాలు అందజేస్తున్న బీఆర్ఎస్ మండల నాయకులు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ సామాజిక సేవలను అభినందించే విషయమని కేసముద్రం పాస్టర్స్ ఫెల్లోషిప్ అధ్యక్షులు విక్టర్ పాల్ అన్నారు. మండల కేంద్రంలో షాలేము ప్రార్ధన మందిరంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్స్ వారి 2023 నూతన సంవత్సరం క్యాలెండర్లను కేసముద్రం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షతన సమ్మిగౌడ్ ఫౌండేషన్ స్థాపకులు చిలువేరు సమ్మిగౌడ్ అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ స్థాపకులు, గోపా మానుకోట డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కేసముద్రం మండల పరిధిలో వివిధ సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం జరుగుతుందని, మండలంలోని క్రైస్తవ సోదరులు పరమత సహనం కలిగి ప్రజలందరూ సుఖ సంతోషాలతో కలిగి ఉండాలని, మన రాష్ట్రం, దేశం కోసం ప్రార్థించడం అభినందనీయమన్నారు. క్రైస్తవ సోదరులకు ఎల్లపుడు అండగా ఉంటానని తెలియజేశారు. కేసముద్రం పాస్టర్స్ ఫెల్లోషిప్ అధ్యక్షులు విక్టర్ పాల్ మాట్లాడుతూ సమ్మిగౌడ్ ఫౌండేషన్ వారు చేస్తున్న సామజిక సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ప్రభు జీవన్, మహేందర్, జోసెఫ్ సురేష్, ఫిలిప్, ఇశ్రాయేల్, సారంగపాని, కాశ్మినాద్, సుధాకర్, మండల నాయకులు పోలేపాక నాగరాజు, బీర్రు వెంకన్న, సామల నర్సయ్య,వేల్పుల రాజేష్, యుగేందర్, కేసముద్రం మండల క్రిస్టియన్ యూత్ ఫెల్లోషిప్ నాయకులు వెంకట్ కన్నా, అమరనాథ్, నవీన్ పాల్, ప్రవీణ్ పాల్, యాకుబ్ రెడ్డి, ఈశ్వర్, మహేందర్, డేవిడ్ రాజు,లూకా, స్టిఫెన్ పాల్, సమ్మిగౌడ్ ఫౌండేషన్ సభ్యులు నాగేళ్లి దాసు, వంకుడోత్ రాజా, బంటు మహేందర్, ప్రణయ్, చంటి, సన్నీ, చందు, ఉపేందర్ శివ, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి దేవస్థానం అభివృద్ధికి కృషి : చైర్మన్ శర్మ

నవతెలంగాణ-పెద్దవంగర



పాలకుర్తి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానని ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్ర శర్మ అన్నారు. ఇటీవల ఆయన నాలుగోసారి ఆలయ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రాష్ట్ర గిరిజన జేఏసీ నాయకులు పెద్దవంగరలోని ఆయన నివాసంలో శర్మ దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కోట్లాది రూపాయలు వెచ్చించి పాలకుర్తి దేవస్థానాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి ప్రత్యేక చొరవతో వల్మిడి, పాలకుర్తి, బొమ్మెర ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. శర్మను కలిసిన వారిలో గిరిజన రాష్ట్ర జేఏసీ చైర్మన్ ధరావత్ రాజేష్ నాయక్, ఎంపీటీసీల ఫోరం జిల్లా కన్వీనర్ బానోత్ రవీందర్ నాయక్, జేఏసీ నాయకులు రాకేష్ నాయక్, బాలు నాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీరాం సుధీర్, నిమ్మల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో అరక ఆవు మృతి



నవతెలంగాణ-నెల్లికుదురు

విద్యుత్ షాక్‌తో ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని నైనాల గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు సాయిలు తెలిపిన విరాల ప్రకారం ఆవులు మేతకు కోసం అడవికి వెళ్లి ఇంటికి వస్తున్న క్రమంలో పక్కనే ఉన్న ట్రాన్స్ఫర్మర్ కిందికి ఉండడంతో ఆవు మేతమేసుకుంటూ విద్యుత్ షాక్‌తగిలి అక్కడికక్కడే మృతి చెందిందని బాధితుడు ఆరోపించారు. ఆవులతోనే అరకకట్టుకొని భూమిని సాగు చేసుకునేదని, అలాంటి ఆవు నేడు చనిపోవడంతో నా కుటుంబం రోడ్డు మీద పడిందన్నారు. సుమారు 60వేల రూపాయల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని సాయిలు కోరుతున్నారు.

రైతు బంధుతో పెద్ద రైతులే బాగు : రేవూరి

నవతెలంగాణ-నర్సంపేట



రైతుల ఆత్మహత్యల్లో మూడు... అప్పుల్లో ఐదు... నెలసరి ఆదాయంలో తెలంగాణ 25వ స్థానం... ఇది ఎనిమిదిన్నర యేండ్ల కేసీఆర్ పాలనకు నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు.ఆదివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్టు హౌజ్ ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో కేసీఆర్ నిరంకుశ పాలనను నిరసిస్తూ ప్రజా పోరు దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా రేవూరి మాట్లాడుతూ కేసీఆర్ ఎనిమిదిన్నర యేండ్ల పాలనలో ఏ వర్గం బాగు పడిందిలేదని, ఎన్నికల హామీల విస్మరించి రైతులను, నిరుద్యోగులను నిలువున మోసగించాడని ధ్వజమెత్తారు. కేసీఆర్ మోసాలపై బీజేపీ పోలింగ్ బూత్ అధ్యక్ష, కార్యదర్శులు గడపగడపకు తీసుకెళ్లి ఎండగట్టాలని పిలుపు నిచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న పనులకు బిల్లులు రావని, బీఆర్ఎస్ కార్యకర్తలు గుర్తించి మోసపోవద్దని సూచించారు.

పంట నష్ట పరిహారం వివరాలు గ్రామ పంచాయతీ ఎదుట వెల్లడించాలి...

కిందటేడాది అకాల వర్షాలకు నియోజకవర్గంలో 14 వేల ఎకరాల పంట నష్టం వాటిల్లగా ఇప్పటి వరకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చింది లేదన్నారు. నవంబర్ 22న పరిహారం ఇస్తున్నట్లు జీవో జారీ అయిందని ఎమ్మెల్యే ప్రకటించాడని ఇప్పటివరకు ఇవ్వక పోవడానికి కారణాలేంటో చెప్పాలన్నారు.గ్రామ పంచాయతీల ఎదుట నష్టపోయిన రైతుల జాబితా వెల్లడించాలన్నారు. కరెంట్ కోతలు విధుస్తున్నారని రైతులు రాస్తారోకోలు, సబ్‌స్టేషన్‌లను ముట్టడిస్తూ నిరసనలు చెపడుతున్నారని, కరెంటు సరఫరాపై కేంద్రంపై నిందలు మోపి కేసీఆర్ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటున్నాడన్నారు. వాస్తవానికి థర్మల్ పవర్ స్టేషన్‌లు ఎంత ఉత్పత్తి చేస్తుందో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏసీడీ చార్జీలు వసూళ్ల చేయడం ఎంత వరకు సమంజసమని, బస్ చార్జీలు పెంచి పేదలపై భారాన్ని మోపాడన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, బీజేపీ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి రేసు శ్రీనివాస్, నెక్కొండ మాజీ ఎంపీపీ గటికె అజయ్ కుమార్, పట్టణాధ్యక్షులు బాల్నే జగన్, నాయకులు వడ్డెపెల్లి నర్సింహరాములు,మద్దికాయల రాంబాబు,దుగ్గొండి మండలాధ్యక్షులు చుక్క రమేష్, బీజేపీ మహబూబాబాద్ పార్లమెంటరీ కోఆర్డీనేటర్ జాటోత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి ఆటో బోల్తా - పలువురికి గాయాలు

నవతెలంగాణ-నర్సింహులపేట

ఆటో బోల్తా పడి పలువురికి గాయాలైన సంఘటన రామన్నగూడెం గ్రామం వద్ద ఆదివారం చోటు చేసుకుంది.స్థానికులు,ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొమ్ములవంచ గ్రామానికి చెందిన రోజు వారీ వ్యవసాయ కూలీలు మిర్చి ఏరడానికి ఆటోలో రామన్నగూడెం గ్రామనికి వెళ్లారు. మళ్లీ సాయంత్రం అదే ఆటోలో తిరుగు ప్రయాణంలో కొమ్ములవంచ గ్రామానికి బయలుదేరారు. ఈక్రమంలో అకస్మాత్తుగా చెట్ల పొదల నుండి గేదె ఒకే సారి అడ్డు రావడంతో తప్పించబోయిన ఆటో డ్రైవర్ అదుపు తప్పగా ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో కొమ్ములమంచ గ్రామానికి చెందిన ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని మహబూబాబాద్ జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు.





బల్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ గణపురం

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పిల్లి కనకయ్య జ్ఞాపకార్థం ఆదివారం మండలంలోని కాకతీయ థర్మల్ విద్యుత్తు కేంద్రం కేటీపీపీ బల్కర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ముకిరాల తిరుపతిరావు, వెంకటేశ్వరరావు, రాందాస్. సంపత్ కుమార్, సత్యనారాయణ రావు. శ్రీనివాసరావు, సంపత్ కుమార్, సంపత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్న కేంద్ర ప్రభుత్వం

నవతెలంగాణ-ఆత్మకూర్

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలను మరిచిపోయి రేషన్ బియ్యం ఇవ్వకుండా అడ్డంకుల సృష్టిస్తున్న మూడు సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకులు సిరంగి సంతోష్ కుమార్ అన్నారు. ఆదివారం ప్రధాని మోడీ మాన్‌కి బాత్ కార్యక్రమం లో భాగంగా ఆత్మకూర్ మండలంలోని పలు గ్రామాలలో ప్రజలతో కలిసి వీక్షించారు. మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, ఆర్టిఐ జిల్లా కన్వీనర్ శ్రవణ్, జిల్లా కార్యదర్శి సముద్రాల రవి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఓబీసీ అధ్యక్షులు వెల్దే సదానందం, బయ్య పైడి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుతో ప్రజల జీవితాల్లో కొత్త కాంతులు

- జిల్లాలో ఇప్పటి వరకు 20261 మందికి కంటి పరీక్షల నిర్వహణ
- 5403 మందికి రీడింగ్ గ్లాసెస్, 3911 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాలు ఆర్డర్
- ఉచిత పరీక్షలతో ప్రజలకు తప్పుతున్న కంటి, ఆర్థిక ఇబ్బందులు
- జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ లో పక్కాగా జరుగుతున్న కంటి వెలుగు శిబిరాలు

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ప్రజల జీవితాలలో కొత్త కాంతులు వస్తున్నాయి. కంటి సమస్యలతో బాధపడే వారి ఇబ్బందులు తొలగించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన కంటి వెలుగు శిబిరాలు జిల్లాలో కలకలలాడుతున్నాయి. కంటి పరీక్షలు చేయించుకునేందుకు నగరాలు పట్టణాలకు వెళ్లే అవసరం లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో జనావాసాల వద్దనే కంటి వెలుగు శిబిరాలు నిర్వహించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు క్యాంపులకు యువతీ యువకుల నుంచి వద్ధుల వరకు అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నది. అన్ని వయసుల వారు కంటిలు క్యాంపులకు ఉత్సాహంగా వచ్చి కంటి పరీక్షలు చేయించుకుంటున్నారు.



కంటి వెలుగు క్యాంపుల నిర్వహణలో ప్రజాప్రతినిధులు, అధికారులు చురుకైన పాత్ర వహిస్తూ క్యాంపుల విజయవంతానికి కషి చేస్తున్నారు. ప్రజలు కంటి వెలుగు క్యాంపు ల వద్ద సకాలంలో చేరుకునే విధంగా పక్కా ప్రణాళికలు రూపొందించి వారికి అవగాహన కల్పించడం జరుగుతుంది.కంటి పరీక్షల నిర్వహణలో వచ్చే ఖర్చుకు భయపడో, అవగాహన లేకో పరీక్షలు చేయించుకొని వారికి కంటి వెలుగు కార్యక్రమం ఒక వరంలా మారింది, ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు అందించడంతో ప్రజలు సంబరపడుతున్నారు. జనవరి 19న జిల్లాలో కంటి వెలుగు శిబిరాలను స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు 20621 మంది ప్రజలకు 25 వైద్య బందాలతో కంటి పరీక్షలు నిర్వహించి 5403 మంది ప్రజలకు రీడింగ్ గ్లాసెస్ అందించి 3911 మంది ప్రజలకు ప్రిస్క్రిప్షన్ అద్దాలు ఆర్డర్ ఇవ్వడం జరిగింది.

కంటి వెలుగు క్యాంపులపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కలెక్టర్ భవిష్ మిశ్రా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నారు.జిల్లాలో 25 వైద్య బందాలతో క్యాంపులను ఏర్పాటు చేసి కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుంది. కంటి వెలుగు క్యాంపులో వద్ద ప్రజలు అధిక సమయం వేచి చూడాల్సిన అవసరం లేకుండా, గ్రామంలోని పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు, రేషన్ డీలర్లు ఇతర అధికారులతో బందాలను ఏర్పాటు చేసి క్యాంపులకు రావాల్సిన సమయాన్ని సూచిస్తూ ఇంటి వద్దకు ఆహ్వాన పత్రికలను పంపిణీ చేయడం జరుగుతుంది. రాష్ట్ర అధికారుల సూచనల మేరకు జిల్లాలో ఉన్న బఫర్ బందాలతో ఉద్యోగులకు ,జర్నలిస్టులకు, పోలీసులకు న్యాయవాదులకు వివిధ వర్గాల వారికి ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుంది.

కంటి చూపు మస్తు కనబడుతుంది



ఇన్నాళ్ల సంధి పైసలు లేక ఎక్కడికో పోయి కంటి పరీక్షలు చేయించుకోవాలని పోలేదు చూపు సరిగా కనపడక చాలా బాధ పడిన మాలాంటి పేదోళ్లకు పెద్దకొడు కై సీఎం కేసీఆర్ సారు కంటి పరీక్షలు చేస్తున్నారు అందుకే ఈడికి వచ్చి నా కండ్ల పరీక్ష చేయించుకుంటే కండ్లద్దాలు ఇచ్చినారు మందులు కూడా ఇచ్చిండ్రు ఒక్క పైసా కూడా తీసుకోలే ఇప్పుడు నా సూపు చాలా మంచిగా కనబడుతుంది.

గుగులోతు సంతారి, కాటారం మండలం

ఖర్సులు తప్పినై..



కొన్ని రోజుల కింద నజర్ తగ్గిందని ప్రైవేట్ దబఖానకు పోతే మస్తు పైసలు అయినై, పట్నం పోయి... లైన్లో నిలబడి చూపెట్టుకొని వచ్చేసరికి ప్రాణం పోయినంత పనైంది. ఇప్పుడు ఆ ఇబ్బంది లేదు. మా ఊర్లోనే క్యాంపు పెట్టిల్లు. డాక్టర్లు కండ్లకు పరీచ్చ చేసి మందులు, అద్దాలు ఇస్తాండ్రు. సీఎం కేసీఆర్ సార్ దయతో నయా పైసా ఖర్చు లేకుండా పరీక్ష చేయించుకున్న నాలాంటి పేదోళ్లకు ఎంతో మేలై తాంది.

గౌరిశెట్టి రాజయ్య, ఒడితల, చిట్యాల మండలం

గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి : వ్యకాస

నవతెలంగాణ - శాయంపేట

మండల పరిధిలోని ఇండ్లు లేని నిరుపేదలు ప్రభుత్వ స్థలాలలో వామపక్షాల ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్నారని, గుడిసె వాసులందరికీ ప్రభుత్వం వెంటనే ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు చిలుకల కొమరయ్య ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి 8 ఏళ్లు గడుస్తున్న ఇప్పటివరకు మండలంలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వలేదని మండిపడ్డారు. నిరుపేదలు ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిని గుర్తించిన వామపక్ష పార్టీలు పెద్దకోడెపాక రెవెన్యూ శివారు పరిధిలో సర్వే నెంబర్ 633 లో భూ పోరాటానికి సిద్ధపడగా, వందలాది నిరుపేదలు మద్దతు తెలుపుతూ గుడిసెలు వేసుకున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి పట్టాలు పంపిణీ చేసి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కొమురయ్య కోరారు.



డ్రైనేజీలో మిషన్ భగీరథ నల్లా.. ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇంటింటికి పరిశుద్ధమైన తాగునీరు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేసి మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టింది. కోట్ల ప్రజాసొమ్ము దుర్వినియోగం అయింది తప్పా ఎక్కడా తాగడానికి చుక్క నీరు అందడం లేదు. గుత్తేదారులు ఇష్టా రాజ్యంగా పైప్ లైన్లు వేయడం, లోతుగా వేయకుండా, చివరకు డ్రైనేజీల్లో వేయడంతో అడుగడుగునా లీకేజీలతో నీరు వధాగా పోతున్న పరిస్థితి.ఇందుకు పూర్తి నిదర్శనమే మండలంలోని రుద్రారం గ్రామంలో ఎస్సీకాలనిలో మిషన్ భగీరథ పైప్ లైన్. డ్రైనేజీలో వేయడమే కాక నల్లాను సైతం డ్రైనేజీలో వేయడం ద్వారా తాగునీరు వృథాగా పోతోంది. స్థానిక ప్రజలు సంబంధించిన అధి కారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్ప టికైనా డ్రైనేజీలో పోస్తున్న తాగునీటి నల్లాను ప్రజలకు వినియోగ పడేలా చూడాలని మహాజన సోషలిస్టు పార్టీ నాయకుడు చంద్రగిరి అశోక్ తోపాటు కాలనీ వాసులు కోరుతున్నారు.

జర్నలిస్టు మల్లయ్యకు జడ్పీ చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ -కాటారం

కాటారం మండలంలో జర్నలిస్టుగా పనిచేస్తున్న మెండ మల్లయ్య ఐదు రోజుల క్రితం ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు,జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జక్కు శ్రీహర్షిని, టీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు జక్కు రాకేష్, మండల శాఖ అధ్యక్షుడు,కాటారం ఎంపీటీసీ తోట జనార్ధన్ ఆదివారం మెండ మల్లయ్య ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాటారం ఉపసర్పంచి నాయిని శ్రీనివాస్,పంతకాని సడవలి,రామిల్ల కిరణ్,జాడి శ్రీశైలం,శ్రీలక్ష్మి చౌదరి,రత్న సౌజన్యరెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జి వంగల రాజేంద్రచారి,బొడ్డు రాజబాబు పాల్గొన్నారు.గారేపల్లిలో ఇటీవల పలు కారణాలతో మరణించిన వారి వారి కుటుంబ సభ్యులను పుట్ట మధు,జక్కు శ్రీహరిసిన రాకేష్, తోట జనార్ధన్ పరామర్శించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని ఇటీవలో మృతిచెందిన బీరెల్లి-కామారం గ్రామానికి చెందిన వల్లెపు నరసయ్య కుటుంబానికి ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు బీరెల్లి పిఏసిఎస్ డైరెక్టర్ భాషబోయిన రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ బీరెల్లి గ్రామ కమిటీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఆలెం సాంబశివరావు లు 50 కిలోల బియ్యం, నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వల్లెపు నరసయ్య మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

నవతెలంగాణ-మహాదేవపూర్

కరీంనగర్ ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సమక్షంలో బీజేపీ రాష్ట్ర నాయకులు చందుపట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ లో ఆదివారం మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామ బీఆర్ఎస్ వార్డు సభ్యులు గుజ్జుల శంకర్, కాంగ్రెస్ నాయకులు ఎమ్మార్ యాదవ్ చేరారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు వారు వెల్లడించారు. ఈకార్యక్రమంలో మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి సూరం మహేష్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు రామకష్ణ, మహాదేవపూర్ మండలం బీజేవైఎం ఉపాధ్యక్షులు లింగంపల్లి జోగేశ్వరరావు, మంథని సోషల్ మీడియా అసెంబ్లీ ఇంచార్జ్ నాగపురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గుట్టను మింగుతున్న గుత్తేదారులు !

- అసైన్డ్ భూముల్లో భారీ యంత్రాలతో అక్రమ తవ్వకాలు
- పత్తా లేని అధికార యంత్రాంగం
- ఏజెన్సీ చట్టాలకు రక్షణ కరువు

నవతెలంగాణ-వాజేడు

ఏజెన్సీలో చట్టాలను తుంగలో తొక్కుతూ అధికారుల అండదండలతో అభివృద్ధి పనుల మాటున గుట్టలను మింగేస్తూ కోట్ల రూపాయల విలువచేసే గ్రావెల్‌ను అక్రమంగా తరలిస్తూ గుత్తేదారులు సొమ్ము చేసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఏజెన్సీ చట్టాల ప్రకారంగా ప్రభుత్వ పట్టాదారు భూములలో భారీ యంత్రాలు ఉపయోగించి తవ్వకాలు జరప కూడదనే నిబంధనలు ఉన్నాయి. అయినా ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండలంలో రెవెన్యూ కార్యాలయానికి సమీపంలో అసైన్డ్ భూములలో గుత్తేదారులు



అక్రమ మార్గంలో గుట్టలను భారీ యంత్రాలతో త్రవ్వుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న పట్టించుకునే నాథుడు లేరు. దీంతో గుత్తేదారుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. అక్రమ తవ్వకాలపై ప్రశ్నించే ఆదివాసీ సంఘాల నాయకులు, ఇతర కుల సంఘాల నాయకులు ప్రజాతంత్ర వాదులపై సైతం గుత్తేదారులు బెదిరింపులకు తెగబడుతున్న పరిస్థితి. ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా ఎలా అనుమతులు ఇస్తారంటూ, అసైన్డ్ భూములలో అనుమతులు లేకుండా ఎలా తవ్వకాలు చేపడుతారని, త్రవ్వకాల్లో కూలీలను ఉపయోగించకుండా భారీ యంత్రాలను ఎలా ఉపయోగిస్తున్నారని ఆదివాసి సంఘాల నాయకులు మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్రమ గ్రావెల్ తవ్వకాలను నిలుపుదల చేయాలని వాజేడు మండలం ప్రజా ప్రతినిధులు తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోని దుస్థితి నెలకొంది. ఏజెన్సీలో ప్రభుత్వ, ప్రయివేటు అభివృద్ధి పనులు ఏవైనా చేపడితే ఏజెన్సీ చట్టాలకు అనుగుణంగా పీసీ గ్రామసభ తీర్మానం ఆమోదంతోటే జరగాలి. కానీ, ఏజెన్సీ మండలాల్లో ఎక్కడ అమలులో లేతని తెలుస్తోంది. దీంతో ఏజెన్సీ లో వలస గిరిజనేతరుల బినామీలు రాజ్యమేలుతున్నారనే ఆరోపణలొస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో చట్టాల ఉల్లంఘనకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ ప్రజలు కోరుతున్నారు.

ఏజెన్సీ దళితుల సమస్యలు పరిష్కరించండి

- సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్

నవతెలంగాణ - ములుగు

ఏజెన్సీ దళితుల సమస్యలు పరిష్కరించాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ సాంఘిక సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఆదివారం కరీంనగర్ శ్రీపురం లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి కొప్పులను కలిసి పలు ఏజెన్సీ దళితుల సమస్యలు వివరించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు ఏజెన్సీ దళితులకు వర్తించడం లేదని ఆవేదన చెందారు. తాతలతండ్రుల కాలం నుండి ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న దళితులకు, పుట్టిన భూమిపై హక్కులు లేక రాజకీయ రిజర్వేషన్ లేక విద్యార్థులకు స్థానిక ఉద్యోగాల్లో అవకాశం లేక అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. పోడు భూములకు హక్కు పత్రాలు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. రాజకీయంగా కనీసం సర్పంచ్ అయ్యే అవకాశం కూడా లేదన్నారు. ఏజెన్సీ దళితుల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలన్నారు. దళిత వాడలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని, ఏజెన్సీ దళితులను ఏజెన్సీ వాసులకు గుర్తించి ఎస్టీలతోపాటు సమాన హక్కులు కల్పించాలని కోరారు. సుప్రీంకోర్టు జీవో త్రీ రద్దు తీర్పును పకడ్బందీగా అమలు చేస్తూ ఏజెన్సీ ఉద్యోగ నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరారు.

పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ- తాడ్వాయి

మండలంలోని బీరెల్లి గ్రామానికి చెందిన మెంతని రాము వారం రోజుల క్రితం మృతిచెందాడు. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను తోటి పూర్వవిద్యార్థులు పరామర్శించి 50 కేజీల బియ్యం, 10 లీటర్ల మంచి నూనె ఇతర సామాగ్రి, కొంత నగదు అందించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తమ స్నేహితుని కుటుంబానికి భవిష్యత్తులో కూడా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కాయితి రాజేష్, కాయితి రాజశేఖర్, దాసుల శివకుమార్, అన్నలి నాగ కిషోర్, అబ్బురబోయిన మహేష్, మనోజ్, సతీష్, కాటాపూర్ సంపత్, వంగరి భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యాసంగి పంటలు చేతికి వచ్చేనా

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని రైతులు యాసంగిలో సాగు చేస్తున్న వివిధ రకాల పంటలు విద్యుత్ కోతల వల్ల పంట చేతికి వచ్చేనా అని సీపీఐఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల తో పంటలు నష్టపోయిన రైతులు యాసంగి పంటతోనైనా తమ అప్పులు తీరుతాయని ఉద్దేశంతో పంటలు వేసుకుంటే ప్రభుత్వం విద్యుత్ కోతలు విధించడం సరి కాదన్నారు. రోజుకు ఎనిమిది గంటల కరెంటు ఇస్తున్నామని చెప్తున్నా ప్రభుత్వం ఏ టైముకు ఇస్తున్నారో తెలువక రైతులు సతమతమవుతున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతులకు కోతలు లేని నాణ్యమైన కరెంటును అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆకునూరి జగన్, నియోజకవర్గ కార్యదర్శి కసరవేణి కుమార్ పాల్గొన్నారు.

అనాథల అరిగోస దీక్షను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ-కాజీపేట

అనాథలకు చేయూతగా నిర్వహిస్తున్న అనాథల అరిగోసదీక్షన విజయవంతం చేద్దామని ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మంద కుమార్ మాదిగ అన్నారు. కాజీపేట నందు ఎంఎస్ పి పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ చేలువేరు ఆశీర్వాదం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మంద కుమార్ మాట్లాడారు. నేడు హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద మానవతా ఉద్యమాల పితామహుడు మంద కష్ణ నేతృత్వంలో అనాథల అరిగోస దీక్ష నిర్వహిస్తున్నారన్నారు. దీక్షలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. అనాథల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలనాఁడ్రు. మంత్రి వర్గ ఉప సంఘం చేసిన సిఫార్సుల అమలు, అనాథలను స్మార్ట్ కార్డులు, అనాధలకు కేజీ టు పీజీ విద్య అందించేలా ప్రత్యేక గురుకుల సంస్థలను జిల్లాకు ఒకటి ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం అన్ని రకాల వారిని ఆదుకోవాలన్నారు. ఆశ్రమాల నిర్వహణకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ, ఎం ఎస్ పి హన్మకొండ జిల్లా ఇంచార్జి మంద రాజు మాదిగ, జిల్లా కోఆర్డినేటర్ బండారి సురేందర్ మాదిగ, జిల్లా కన్వినర్ గద్దల సుకుమార్ మాదిగ, అక్కినకుంట వెంకటస్వామి మాదిగ, రేణిగుంట్ల మహేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

24 గంటల కరెంట్ హామీ ఉత్త మాటేనా..?

- టీపీసీసీ ప్రధానకార్యదర్శి భీమగాని సౌజన్య

నవతెలంగాణ-ఆత్మకూర్

24 గంటల పాటు కరెంటు అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని బీఆర్ఎస్ ప్రభుత్వం,పాలకులు గొప్పగా చెబుతున్న అది ఆచరణలో మాత్రం కనబడడం లేదని గత నెల రోజులుగా కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియక పంటలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారని టిపిసిసి ప్రధాన కార్యదర్శి భీమగాని సౌజన్య మండిపడ్డారు. ఆదివారం ఇన్‌చార్జి ఇనగాల ఆదేశాల మేరకు గీసుగొండ మండల సబ్ స్టేషన్ ముందు బైఠాయించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎంపీపీ సౌజన్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎక్కువ సంఖ్యలో బోరు,బావిని నమ్ముకుని రైతులు తమ పంటలను సాగు చేస్తారని యాసంగిలో పెద్ద మొత్తంలో వరి సాగు అన్నారు. పత్తి, మొక్కజొన్న, మిర్చి పంటలు



రైతులు పండిస్తుంటే యాసంగి సాగుకు కొద్దీనెలల నుండి 9 గంటలు పాటు మాత్రమే సరఫరా చేస్తున్నారని అన్నారు. మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి భూ దందాలపై,అక్రమ మొరం దందాలపై ఉన్న ప్రేమ రైతులపై లేదని అన్నారు . రాజశేఖర్ రెడ్డి హయాంలో ఏకకాలంలో రైతుల రుణమాఫీ చేసి, పంటలకు గిట్టుబాటు ధర కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని కొనియాడారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రభుత్వం వచ్చాక విద్య వైద్య, వ్యవసాయ,ఉద్యోగ ఉపాధి రంగాలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు దేవేందర్,జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పర్వతమ్మ,అశోక్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఎంపీటీసీ కాగిత బిక్షపతి,కోసం రమేష్, అప్పని కరుణాకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ నాగారపు స్వామి, బీసీ సెల్ మండల అధ్యక్షులు వజ్ర రాజు, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు రుద్ర ప్రసాద్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సాంబారెడ్డి,గ్రామల అధ్యక్షులు బూర్గుల వెంకటేష్,నల్ల సురేష్, ప్రవీణ్, పాక్స్ డైరెక్టర్ తిప్పారపు రాజు, రాజేశ్వరరావు, రాజు, కుమారస్వామి, రాజు పాల్గొన్నారు

నేడు చలో హైదరాబాద్ విజవంతం చేయాలి

కేబుల్ ఆపరేటర్స్ జిల్లా అధ్యక్షులు కొమ్మురాజు వెంకటేశ్వర్లు

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా గ్రామీణప్రాంత కేబుల్ టీవీ ఆపరేటర్లని నిండాముంచుతూ కేంద్రప్రభుత్వం ప్రయివేట్ కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టాలని తీసుకునే నిర్ణయాలను ఖండిస్తూ ట్రాయ్ కి వ్యతిరేకంగా సోమవారం హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద తెలంగాణ జరిగే కేబుల్ ఆపరేటర్ సంక్షేమ సంఘం ధర్నా ను విజవంతంగా చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్మూరాజు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ములుగు జిల్లాలో ని లోకల్ కెబుల్ టీవీ ఆపరేటర్ లు అధికసంఖ్యలో పాల్గొనాలని విజవంతంగా చేయాలి కోరారు.

నేడు జిల్లా కార్యవర్గ సమావేశం : బీజేపీ

నవతెలంగాణ - ములుగు

నేడు మండలంలోని రామప్పలో జరిగే జిల్లా కార్యవర్గ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా బీజేపీ అభిమానులు ,కార్యకర్తలు, నాయకులు భారీగా తరలి వచ్చి జయప్రదం చేయాలని మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లా డారు. ములుగులో బిజెపి జెండా ఎగరవేసేందుకు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. రామప్ప లో జరిగే సమావేశానికి బిజెపి రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్ రెడ్డి రానున్నారని, విజయవంతం చేయాలని కోరారు.

గట్టమ్మ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ముదాం శ్రీనివాస్

నవతెలంగాణ - ములుగు

అబ్బాపూర్, జాకారం గట్టమ్మ ఆటో యూనియన్ అధ్యక్షులుగా జాకారం గ్రామానికి చెందిన ముదాం శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం యూనియన్ సభ్యులు నెంబర్బింత వద్ద సమావేశమై నూతన కమిటీ నీ ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా సామంతుల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా లద్దునూరి శ్రీను,కార్యదర్శి గా ఎండి అజ్మత్ కోశాధికారి గా మైలగాని రమేష్‌ను ఎన్నుకున్నారు. ఈసందర్భగా శ్రీనివాస్ మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషిచేస్తానని, సంఘం సభ్యులు యూనియన్ నిబంధనలు పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో కాసాని పాపయ్య,రాజకోముర, ఆంకుస్,బొలే పాషా తదితరులు పాల్గొన్నారు.

రాము కుటుంబానికి అండగా బీఆర్ఎస్

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని ఇటీవలో మృతిచెందిన బీరెల్లి గ్రామానికి చెందిన మెంతని రాము కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి పోగు నాగేష్ అన్నారు. ఆదివారం 50 కేజీల బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కాటాపూర్ సర్పంచ్ గౌరమ్మ, తాడ్వాయి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి, బీరెల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ వంగరి అనసూర్య సదానందం, కెక్కర్ల సాంబయ్య, దానక నర్సింగరావు, మధు, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గణపురం

మూడు రోజుల క్రితం ధర్మారావు పేట గ్రామానికి చెందిన బోట్ల శంకర్ అనారోగ్యంతో ఎంజీఎంలో మృతిచెందాడు. బాధిత కుటుంబానికి బీజేవైఎం మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాడ వినయ్, కొంపెల్లి నరేష్, మాడ రాజు మాట్ల ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్పర్సన్ పరామర్శ

నవతెలంగాణ -పరకాల

ఇటీవల కాలంలో పట్టణ పరిధి 5వ వార్డు బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు బొచ్చు భద్రయ్య కుమారుడు భరత్ అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఆదివారం మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ పరామర్శించారు. అనంతరం మృతుడి తండ్రి భద్రయ్యను పరామర్శించి అండగా ఉంటామని మనోధైర్యం ఇచ్చారు. కౌన్సిలర్లు ఒంటేరు సారయ్య, ఏకు రాజు, నాయకులు రఘుపతి గౌడ్ ,పసుల రమేష్, బట్టు రవి ,మేకల దేవయ్య, గడ్డం రమేష్, మోరే రాజేందర్ తదితరులున్నారు.

డివిజన్ యూత్ అధ్యక్షుడిగా శ్రీనివాస్

నవతెలంగాణ -కాటారం

కాటారం సబ్ డివిజన్లోని మలహర్,మహాముత్తారం, మహాదేవపూర్, పలిమెల, కాటారం సబ్ డివిజన్ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడిగా నాయిని శ్రీనివాసును నియమించినట్లు పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్,బీఆర్ఎస్ మంథని నియోజక వర్గ ఇన్చార్జి పుట్ట మధు తెలిపారు. బీఆర్ఎస్‌లో చురుకైన నాయకుడిగా పని చేస్తూ పార్టీని బలోపేతం చేస్తున్న ఉపసర్పంచ్ శ్రీనివాసును డివిజన్ యూత్ అధ్యక్షుడిగా నియమించినట్లు పుట్ట మధు ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాస్‌ను నియమించడం పట్ల బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు, ఎంపీటీసీ తోట జనార్ధన్, ,యూత్ అధ్యక్షుడు రామిల్ల కిరణ్, సీనియర్ నాయకులు పంతకాని సడవలి,జాడి శ్రీశైలం హర్షం వ్యక్తం చేశారు.

జక్కు రాకేష్ ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో రజినీ- రాజశేఖర్ కూతురు నిక్షిప్త గౌడ్ మొదటి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. స్థానిక నాయకుడు జక్కు రాకేష్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ రెడ్డి, నాగరాజు మహదేవ్ పూర్ యూత్ అధ్యక్షులు అలీం, కూర తోట రాకేష్, వంగల రాజేంద్ర చారి కొర్లకుంట సర్పంచ్ నవీన్ రజకర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.